ANDHRA JYOTI, Vijayawada Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone: 4343

సంపుటి 8 : సంచిక 358 | విజయవాడ, జూన్ 29, 1968 శనివారం | 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

రెండు తలల స్ఫింక్స్

మాస్కో, జూన్ 28— నైలు నదికి రెండు వేల మైళ్ళ దూరాన సోవియెట్ మధ్య ఆసియాలో స్త్రీ ముఖం, సింహ శరీరం గల రెండు తలల స్ఫింక్స్ విగ్రహం ఒకటి తవ్వి తీయబడింది.

ఒక బుల్‌డోజరుతో నేలను తవ్వి సరిచేసుకుంటూ వెడుతున్నప్పుడు దాని డ్రైవరు నికొలాయ్ పాప్లోవ్‌కు ఏదో కొండరాయి కంటె కఠినమైనది తగిలింది. అక్కడ తవ్వి చూడగా చలువరాతితో చేసిన రెండు తలల స్ఫింక్స్ విగ్రహం బయట పడింది.

ఈ రెండు తలల స్ఫింక్స్ నైలునదీ ప్రాంతంనుంచి వచ్చిందా లేక దగ్గరలోనే ఎక్కడనుంచి అయినా వచ్చిందా? ఎంతకాలం నుంచి అది అక్కడ వుంది?

సోవియెట్ విజ్ఞానశాస్త్ర పరిశోధకులు దీని రహస్యాన్ని తెలుసుకోగలమనే ఆశిస్తున్నారట.

పార్లమెంట్ సభ్యులపై అసెంబ్లీలో హక్కుల తీర్మానం

శ్రీ తిమ్మారెడ్డి వ్యవహారంలో కొత్త పరిణామం: స్పీకర్ నిర్ణయం సోమవారానికి వాయిదా

"పేట్రియట్" పత్రిక ప్రతినిధిపై కూడా మరొక తీర్మానం ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28—

ఆరుగురు లోకసభ సభ్యులపైన, "పేట్రియట్" ప్రతినిధిపైన వేరువేరుగా ఆంధ్ర అసెంబ్లీలో రెండు సభాహక్కుల తీర్మానాలను ప్రతిపాదించడంతో తిమ్మారెడ్డి వ్యవహారంలో ముఖ్యమైన మలుపు వచ్చింది.

ఇండిపెండెంట్స్ గ్రూపుఅయిన పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యులు ముగురు, లోకసభనుంచెన్న శ్రీ రాబీరాయ్ మరి అయిదుగురు సభ్యులపై ఈ తీర్మానం తెచ్చారు.

పత్రికా ప్రతినిధుల ఇష్టాగోష్ఠి సమావేశంలో శ్రీ తిమ్మారెడ్డి హరిజనులపై ఏవో వ్యాఖ్యలు చేశారనే సందర్భంలో, ఈ సభ సభ్యుడైన ఆయనపై, నిజాన్ని తెలుసుకోకుండా, ఈ విషయంలో సభ్యుని అభిప్రాయాన్ని తెలుసుకోనే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ముఖ్యంగా ఇది ఈ అసెంబ్లీ హక్కులకు సంబంధించిన విషయమైనప్పుడు శ్రీ తిమ్మారెడ్డిపై లోకసభ సభ్యులు నిందా పూర్వకమైన భాషను ఉపయోగించారని సభ్యులు తమ తీర్మానంలో పేర్కొన్నారు

శ్రీయుతులు వి. పాపిరెడ్డి, టి. ఎన్. మూర్తి, డి. వెంకటేశ్వరులు 173 వ నిబంధన క్రింద శ్రీ యుతులు రాబిరాయ్, కె.ఎల్. గుప్తా, జార్జిఫెర్నాండజ్, కె.సి. కవచాబాయ్ ఎ. శ్రీధరన్, శివనారాయణ్‌లపై ఈ తీర్మానాన్ని తెచ్చారు.

మరొక సభ హక్కుల తీర్మానాన్ని "పేట్రియట్" ప్రతినిధి శ్రీ డి. సీతారాంపై శ్రీ జి. వెంకటరెడ్డి మరి పదిమంది కాంగ్రెసు సభ్యులు, ఒక పి. డి. పి. సభ్యుడు ప్రతిపాదించారు.

పత్రికా ప్రతినిధుల ఇష్టాగోష్ఠి సమావేశంలో హరిజనులను గురించి శ్రీ తిమ్మారెడ్డి చెప్పినట్టు చెప్పబడిన మాటలను తప్పుగా పంపి, ఈ సభా సభ్యుని వ్యక్తిగత హక్కుల గౌరవానికి భంగం కలిగించారని అందులో పేర్కొన్నారు.

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ రెండు తీర్మానాల మీద తన రూలింగ్‌ను సోమవారం నాటికి వాయిదా వేశారు.

పార్లమెంట్ సభ్యులపై తెచ్చిన సభ హక్కుల తీర్మానం విషయంలో స్పీకర్ రాజ్యాంగం క్రింద అందుకు సంబంధించిన నిబంధనను చదివి, పార్లమెంటు సభ్యుని మీదగాని, దేశంలోని ఏ ఇతర శాసనసభా సభ్యునిమీదగాని సభా హక్కుల సమస్య కాబోదని స్పష్టం చేశారు.

ఈ అనవాయితీ కచ్చితంగా అనుసరించబడుతుందని ఆయన చెప్పారు.

అయితే, ఈ సభలోని సభ్యుడెవరైనా నష్టపడిన పక్షంలో, మనం ఒక తీర్మానాన్ని మాత్రం చేసి, సభా హక్కుల ఉల్లంఘనగాగాని, ఏదైనా దుష్టరీత్యాగాని తర్య గైకొనాలని లోకసభను కోరాలని ఆయన వివరించారు.

ఇంతకు మించి, మరొక శాసన సభ సభ్యునిపైనగాని, పార్లమెంట్ సభ్యునిపైనగాని సభా హక్కుల ఉల్లంఘన తర్య వుండబోదని కూడా ఆయన చెప్పారు.

తన తీర్మానంపై మాట్లాడుతూ డాక్టర్ మూర్తి ఇది సున్నితమైన సమస్య అని, ఈ విషయాన్ని లేవనెత్తడం బాధాకరమని అన్నారు.

పార్లమెంట్‌లో వారి సభహక్కు లేమైనప్పటికీ, వారు బాధ్యత కలవారని, వారు ఏమిచెప్పినా దేశమంతటా దాని ప్రతిఫలం వుంటుందని ఆయన అన్నారు.

వారు మాట్లాడేటప్పుడు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొనాలని ఆయన చెప్పారు. రాష్ట్ర శాసనసభకు కూడా ఈసభలో దాని హక్కులు దానికి కలవని, మనం కూడా బాధ్యతతో ప్రసంగాలు చేయాలని ఆయన అన్నారు.

అయితే, మనకు సభాహక్కులున్న దృష్ట్యా ప్రతి వారిని నిందిస్తూ పోవచ్చునా? దీనికి వివారణ లేదా? అని ఆయన అన్నారు.

సమాచారం కోసం నిరీక్షించకుండా కూడా పత్రికలలో "ఆయనను కొట్టండి"; "ఆయనను తన్నండి" అనడం తగునా? అని శ్రీ మూర్తి ప్రశ్నించారు.

"వాడు ఎం. పి. లు అని విర్రవీగుడు వుంటే వుండవచ్చు. అయితే, దూషణలకు దిగితే అది ఎక్కడకు తీసుకొని పెడుతుంది" అని ఆయన అన్నారు.

ఇక్కడ బాధ్యత కలిగిన వారున్నారని, వారినుంచి వాస్తవం తెలుసుకొనడానికి నిరీక్షించి వుండవలసిందని, నాలుగు, అయిదు రోజులపాటు ఓపికపట్టి వుండవలసిందని ఆయన చెప్పారు.

ఈ విధంగా కొనసాగితే, ఎవరి శీలానికీ రక్షణ వుండదు అని ఆయన అన్నారు.

వారు ఎం. పి.లు కనుక, వారు దూషణలకు దిగితే, ప్రతి దూషణలతో మనం కూడా ఎదుర్కొంటే ఏమి జరుగుతుంది? అని ఆయన ప్రశ్నించారు.

స్పీకర్: ప్రాథమికమైన కేసు వున్నది లేనిది తెలుసుకొన గోరుతున్నాను.

రాజ్యాంగంలోని 105 వ ఆర్టికల్ కింద న్యాయ స్థానంలో ఎం. పి. ఎవరూ పార్లమెంట్ వ్యవహారాలకు విచారణ పాత్రుడు కాదని ఆయన అన్నారు.

పార్లమెంట్‌లోను, ప్రతి శాసనసభలోను నిర్వహించబడే కార్యక్రమాలకు ప్రత్యేక హక్కులు, రక్షణవున్నవి" అని ఆయన అన్నారు. ఆయన ఆ అర్టికల్‌ను చదివారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ సభలో చెప్పిన విషయాన్ని దేనినైనా, పార్లమెంట్‌లో సభహక్కుల ఉల్లంఘన విషయంగా లేవనెత్త కూడదు. న్యాయశాస్త్ర విషయాలకు సంబంధించినంతవరకు, దేశంలోని శాసనసభలన్నీ కచ్చితంగా ఒక అనవాయితీని అనుసరిస్తున్నవి. ఈ సభలోని సభ్యులెవరైనా బాధపడడం జరిగితే, ఈ సభా సభ్యుడెవరిమీద

(మిగతా 2 వ పేజీలో)

"పేట్రియట్" పత్రిక ప్రతినిధిపై కూడా మరొక తీర్మానం ప్రతిపాదన

గుంటూరు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

శ్రీ ఎన్.వి.ఎల్.నరసింహారావు, శ్రీ చేబ్రోలు హనుమయ్య గెలుపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జూన్ 28 — స్థానిక పురపాలకసంఘానికి నిన్న జరిగిన ఎన్నికలలో ఒకటవ వార్డు నుంచి శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు ఎన్నికయారు.

శ్రీ నరసింహారావుకు 1,512 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి శ్రీ చావలిసూర్యనారాయణకు 695 ఓట్లు వచ్చాయి. మొత్తం పోల్‌అయిన ఓట్లు 2,374, చెల్లనివి 48.

మూడవ అభ్యర్థి శ్రీ మల్లాది రామమూర్తికి 15 ఓట్లు లభించాయి.

ఇదేవార్డు శ్రీల రిజర్వుడు స్థానంలో శ్రీమతి కె. అంజమ్మ గెలిచారు. ఆమెకు 1,488 ఓట్లురాగా సమీప ప్రత్యర్థి శ్రీమతి మన్నే దమ్మకు 632 ఓట్లు, మరొక అభ్యర్థి శ్రీమతి కృపమ్మకు 106 ఓట్లు వచ్చాయి.

రెండవ వార్డు

రెండవ వార్డునుంచి శ్రీ చేబ్రోలు హనుమయ్య 1,467 ఓట్లతో గెలుపొందారు. ఆయన ఏకైక ప్రత్యర్థి శ్రీ జొన్నలగడ్డ జోషికి 733 ఓట్లువచ్చాయి.

వార్డులో పోలయిన మొత్తంఓట్లు 2,265. చెల్లనివి 65.

ఇదే వార్డులో రిజర్వుడు స్థానానికి శ్రీ ఎన్. జీవరత్నం 1,307 ఓట్లతో గెలిచారు. ఆయన సమీప ప్రత్యర్థి శ్రీ బి. బాబూరావుకు 721 ఓట్లు లభించాయి. మరి నలుగురు అభ్యర్థులుకూడా పోటీలో వున్నారు.

అమెరికా ప్రధాన న్యాయమూర్తి వారెన్ రాజీనామాను ఆమోదించినట్టు ప్రెసిడెంట్ జాన్సన్ 26 వ తేదీన వాషింగ్టన్‌లో ప్రకటించారు.

వార్షిక ప్రణాళికకు కేంద్రం సహాయం

కోత వుండబోదని ఇప్పటికీ ఆశిస్తున్నట్టు అసెంబ్లీలో ప్లానింగ్ మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28—

రాష్ట్ర వార్షిక ప్రణాళికలో కేంద్రం తన వాటాను తగ్గించబోదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆశిస్తున్నట్టు ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

ఈ ఏడాది 72 కోట్ల రూపాయల వ్యయం కాగల వార్షిక ప్రణాళికను రూపొందించడం జరిగినదని, దాని ప్రాతిపదికపైనే పథకాలను రూపొందించామని ఆయన అన్నారు. 37.30 కోట్ల రూపాయల మేరకు మాత్రమే సహాయం చేయగలమని కేంద్రం వాగ్దానం చేసినప్పటికీ, 53 కోట్ల మేరకు సహాయం లభించగలదని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని శ్రీ నారాయణరెడ్డి అన్నారు.

శ్రీ డి. ఎ. సత్యనారాయణరాజు, శ్రీ టి. వెంకటేశన్ అడిగిన ప్రశ్నలకు బదులుచెబుతూ అనంతపురం జిల్లాలో ఖరువు నివారణకు తగు సూచనలు చేసేనిమిత్తం ఆ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ బృందం పర్యటించినదని మంత్రి చెప్పారు.

ప్రణాళికతో నిమిత్తంలేకుండా అదనంగా కేంద్రం30 లక్షల మేరకు సహాయం చేయాలని ఆ కమిటీ సిఫారసు చేసినదని శ్రీ కె. వి. నారాయణరెడ్డి అన్నారు.

రాయలసీమలో ఖరువు నివారణకు ఒక బృహత్తర పథకాన్ని జాతీయ ప్రణాళికలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకొని వస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఆయన అన్నారు. అయితే, ఈ కోతరాష్ట్ర ప్రభుత్వం నిరసన తెలియజేసినదని మంత్రి చెప్పారు. కేంద్రం 53 కోట్ల రూపాయల మేరకు సహాయం చేయగలదన్న అభిప్రాయంతో 72.13 కోట్ల పెట్టుబడితో ప్రణాళికను రూపొందించామని ఆయన అన్నారు.

శ్రీ డి. బి. సత్యనారాయణరాజు, శ్రీ టి. వెంకటేశన్ అడిగిన ప్రశ్నలకు బదులుచెబుతూ అనంతపురం జిల్లాలో ఖరువు నివారణకు తగు సూచనలు చేసేనిమిత్తం ఆ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ బృందం పర్యటించినదని మంత్రి చెప్పారు.

ప్రణాళికతో నిమిత్తంలేకుండా అదనంగా కేంద్రం30 లక్షల మేరకు సహాయం చేయాలని ఆ కమిటీ సిఫారసు చేసినదని శ్రీ కె. వి. నారాయణరెడ్డి అన్నారు.

రాయలసీమలో ఖరువు నివారణకు ఒక బృహత్తర పథకాన్ని జాతీయ ప్రణాళికలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకొని వస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఇండియాలో నైజీరియా హైకమిషనర్‌గా నియుక్తులైన శ్రీ జాన్ ఉకేబూ ఢిల్లీలో రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు తన నియామక పత్రాలను సమర్పిస్తున్నారు

సామాన్యుని పట్ల సానుభూతి వైఖరి

బ్యాంకింగ్ విజయానికి దోహదకరమని ఆంధ్ర బ్యాంకి ఛైర్మన్ గోపాలరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28—

సామాన్య మానవుని పట్ల చూపే శ్రద్ధాశక్తులపైననే ఏ బ్యాంకింగ్ సంస్థ విజయమైనా ఆధారపడి వుండగలదని ఆంధ్ర బ్యాంకి కొత్త ఛైర్మన్ శ్రీ కె. గోపాలరావు నేటి సాయంత్రం ఇక్కడ వివరించారు.

ఆంధ్ర బ్యాంకిసిబ్బంది తమకు సన్మానం జరిపిన సందర్భంగా కృతజ్ఞతలుతెలుపుతూ, బ్యాంకింగ్ సంస్థలో మానవతా దృక్పథం ఆసక్తిదాయకమైన అంశమని శ్రీ గోపాలరావు అన్నారు. బ్యాంకింగ్ పరిక్రమను ప్రజలతో సత్సంబంధాలు అత్యావశ్యకమని ఆయన వక్కాణించారు. సంస్థలో పనిచేసే ప్రతిఒక్కరు చిరునవ్వులతో వుండి, సేవా దృక్పథంతో వ్యవహరించడంపై బ్యాంకి పటిష్ఠత, పురోభివృద్ధి ఆధారపడి వుండగలదని ఆయన అన్నారు.

పదవీ విరమణ చేస్తున్న ఛైర్మన్ శ్రీ కె. ఎస్. దత్తుగారికి, జనరల్ మేనేజర్ శ్రీ టి. ఆర్. భగవత్‌గారికి వీడ్కోలు చెప్పడానికి, కొత్త ఛైర్మన్ శ్రీ కె. గోపాలరావుగారికి స్వాగతం చెప్పడానికి ఆంధ్ర బ్యాంకి సిబ్బంది నేడు ఒక ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ గోపాలరావు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ విజయం కాగలదని, గ్రామీణ ప్రాంతాలకు సేవ చేసే దృక్పథం కలిగిన ఆంధ్ర బ్యాంకి విజయ సాధనలో ఉన్నత శిఖరాలను అందుకొనగల"దని అన్నారు.

సేవాదృక్పథాన్ని పెంపొందించుకొనవలసిందిగా సిబ్బందికి శ్రీ గోపాలరావు విజ్ఞప్తిచేశారు.

శ్రీ కె. ఎస్. దత్తు మాట్లాడుతూ, బ్యాంకితో తమకుగల సన్నిహిత సంబంధాలను వివరించి, సిబ్బంది సేవలను ఆయన ప్రశంసించారు. శ్రీ భగవత్ సేవాతత్పరత, నిజాయితీలను కూడా శ్రీ దత్ ప్రశంసించారు.

శ్రీ ఎస్. రామాచార్ ప్రసంగిస్తూ శ్రీ గోపాలరావు మిక్కిలి సమర్థులని, దూరదృష్టి కలవారని ప్రశంసించారు. ఆయన నాయకత్వంలో ఆంధ్ర బ్యాంకి దినదిన ప్రవర్ధమానం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు

పదవీ విరమణ చేస్తున్న జనరల్ మేనేజర్ శ్రీ టి. ఆర్. భగవత్ మాట్లాడుతూ, ఆంధ్ర బ్యాంకి గణనీయంగా అభివృద్ధిని సాధించినదని, ఆర్థిక రంగంలో ఉన్నత విలువలను సృష్టించినదని అన్నారు. సిబ్బంది సంస్థకు అంకితమై, నిజాయితీతో సంస్థకు అన్ని వేళలా సహకరించాలని అన్నారు.

రైతులకు లోన్లుఇవ్వడంలో బ్యాంకింగ్ పరిక్రమ పహించవలసిన కొత్త పాత్ర సమతి సమర్థవంతంగా నిర్వహించడానికి ద్విగుణీకృత ఉత్సాహంతో వ్యవహరించవలసిందిగా సిబ్బందికి ఆయన ఉద్బోధించారు.

శ్రీయుతులు గోపాలరావు, దత్తు, భగవత్ గార్లు చేసిన సేవలను కొనియాడుతూ శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ కె. ఎస్. శాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు.

సిబ్బంది తరపున కృష్ణ. వి. ఎస్. శాస్త్రి, సి. ఎల్. కాంతారావు, జయరామ్ ప్రభృతులు ఈ సందర్భంగా ప్రసంగించారు.

అసిస్టెంట్ జనరల్ మేనేజరు శ్రీ ఆర్. వి. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

1967 లో ఆంధ్ర బ్యాంకి అభివృద్ధి

హైదరాబాద్, జూన్ 28— ఆంధ్ర బ్యాంకి 1967 జనవరి ఒకటవ తేదీ నుంచి "ఏ" తరగతి బ్యాంకి అయింది. కనుక,

(మిగతా 3 వ పేజీలో)

అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు ఏడుగురు కాంగ్రెసు అభ్యర్థుల గెలుపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28—

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏడుగురు కాంగ్రెసు అభ్యర్థులు నేడు శాసనమండలికి ఎన్నికయ్యారు.

శాసనమండలికి నేడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికలు జరిగాయి.

శ్రీ కె. రోశయ్య (స్వతంత్ర), శ్రీ గుంటూరు బాపనయ్య (మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ) శ్రీ జి. వి. సుధాకరరావు (ప్రస్తుతం కాంగ్రెసు సభ్యుడు) అయితే ఇండిపెండెంట్‌గా డెమొక్రాటిక్ ఫ్రంట్ తోడ్పాటులో నిలచారు) గెలుపొందారు.

కాంగ్రెసు అభ్యర్థులలో ముఖ్యమంత్రి సోదరులు శ్రీ కాసు వెంగళరెడ్డికి 29 ప్రథమ ఓట్లలో హెచ్చు ఓట్లు వచ్చాయి. ఆయన తరువాత మంత్రి శ్రీ తోట రామస్వామికి 28 ఓట్లు రావడంతో హెచ్చుఓట్లు వచ్చినవారిలో రెండవవారుగా వున్నారు. హరిజన సభ్యుడు శ్రీ ఎం. ఆర్. శ్యామరావుకు 28, కౌన్సిల్‌ఛైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు 26 ఓట్లు వచ్చాయి.

శ్రీ వి.వి.వి. ఆర్. కె. యచెంద్రవెంకట గిరి కుమార్‌రాజాకు, అబ్దుల్ రహ్మాన్‌ఖాన్‌కు చెరొక 25 ఓట్లు వచ్చాయి, రెండవ దఫా లెక్కింపులో గెలుపొందినట్టు ప్రకటించారు.

శ్రీ కె. రోశయ్యకు, శ్రీ గుంటూరు బాపనయ్యకు చెరొక 27 ఓట్లు వచ్చాయి.

మరొక కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. ప్రభాకర్ తమరెడ్డి (25), శ్రీ జి. వి. సుధాకరరావు (23) శ్రీ ఎస్. మాలకొండారెడ్డి (16) మధ్య పోటీ ఏర్పడింది. దానిలో చివరి అభ్యర్థి వీగిపోయారు.

అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యుల సంఖ్య 199 అయినప్పటికి ప్రథమ లెక్కింపులో నలుగురు అభ్యర్థులు ఎన్నిక కావడం పరిశీలనకు విస్మయం కలిగించింది. అదే విధంగా శ్రీ మాలకొండారెడ్డి ఓటమి కూడా విస్మయం కలిగించింది.

శ్రీ మాలకొండారెడ్డికి ముఖ్యమంత్రి ఆశీర్వాదం, తోడ్పాటు వున్నదని తెలుస్తున్నది. వాలుగయిదు కాంగ్రెసు ఓట్లు కూడా కోటాయించినట్టు తెలుస్తున్నది.

భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి 27వ తేదీన బెంగుళూరు నుంచి రైలులో మద్రాసు వచ్చారు.

శ్రీ టి.వి. రాఘవులుపై సభాహక్కుల తీర్మానం

స్పీకర్ నిర్ణయం వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28— ఎస్.ఎస్.పి సభ్యులు శ్రీ బద్రివిశాల్ పిట్టి, డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యులు శ్రీ రత్నసభాపతి కలసి విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులుపై తెచ్చిన సభాహక్కుల తీర్మానంపై తన నిర్ణయాన్ని స్పీకర్ నేడు వాయిదావేశారు.

ఎలుదెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లింపులో ఆలస్యం జరిగిన విషయాన్ని గురించి మంత్రి సభకు సరియైన సమాచారం ఇవ్వలేదనే ఆరోపణపై ఈ తీర్మానం తీసుకురాబడింది.

మంత్రి చేసిన ప్రకటన ఉద్దేశపూర్వకంగా, సభవారి దృష్టిని ప్రక్క దారి పట్టించేందుకే చేయబడిందని శ్రీ పిట్టి, శ్రీ రత్నసభాపతి వాదించారు. అందువలన ఈ సమస్యను సభా హక్కుల కమిటీకి పంపించి దానికి తగినదని కూడా వారు వాదించారు.

జీతాలు చెల్లింపులో ఆలస్యం నవంబరు, డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, నెలలలో జరుగగా, డిసెంబరులో మాత్రం ఆలస్యం జరిగినట్టు మంత్రి తెలియజేశారని వారు తెలియజేశారు.

తీర్మానాన్ని మంత్రి వ్యతిరేకించారు. నవంబరునెలజీతాలు డిసెంబరులోను, డిసెంబరునెలజీతాలు జనవరిలోను, చెల్లిస్తారని, డిసెంబరునెల మొదటితేదీన చెల్లించవలసిన జీతాలు వాస్తవానికి డిసెంబరు మధ్యలో చెల్లించబడినాయని మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వం నిష్కపటంలో కొద్దిరోజులు ఆలస్యం, అసలు ఆలస్యమేకాదని స్పీకర్ అన్నారు.

1968 జూన్ 29 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ తదియ
తదియ : ఉ॥ 7.40 ఆశ్లేష : రా॥ 2.37
వర్జ్యం : సా॥ 2.49 నుంచి 4.30 వరకు

• • •

1968 జూన్ 30 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ చవితి
చవితి : ఉ॥ 8.08 మఖ : రా॥ 3.27
వర్జ్యం : సా॥ 3.02 నుంచి 4.41 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

రైల్వే ప్రమాదాలు

రైల్వే సిబ్బందిలో క్రమశిక్షణ పెంపుదలకు తగు సూచనలను సేకరించడానికి కొందరు పార్లమెంటు సభ్యుల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి శ్రీ పూనాచా తెలిపారు. ప్రమాదాల నివారణకు ఈ సమావేశం తోడ్పడగలిగితే మంచిదే.

ఎందుకంటే, ఇటీవల వరసగా జరుగుతున్న రైలు ప్రమాదాలు ప్రజలకు చాలా ఆందోళనకరంగా తయారైనాయి. ప్రతి దినం ఏదో ఒకచోట ప్రమాదం జరగడం సర్వసామాన్యమైపోయింది.

మొత్తంమీద చూస్తే రైల్వే శాఖ చెబుతున్నట్టు ప్రమాదాల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్న మాట నిజం కావచ్చు. కాని, అది ప్రజలకు ఏమాత్రం సంతృప్తి కలిగించడంలేదు. ప్రమాదాలు వరసగా జరగడం, పెక్కుమందిని అకాల మరణానికి గురిచేయడం, క్షతగాత్రులను చేయడం చాలా బాధాకరంగా పరిణమించింది. అందుచేత ఈ దుస్సంఘటనలను గురించి తీవ్రంగా ఆలోచించి, నివారణోపాయాలను కనుగొనడం అవసరమవుతున్నది.

ఇందుకోసం ఇదివరలో నియమింపబడిన కుంజ్రూ కమిటీ సిఫారసులను రైల్వేశాఖ చాలావరకు అమలుచేసింది. దీనివల్ల యాంత్రిక లోపాలవల్ల జరిగే ప్రమాదాలు తగ్గిపోయినట్టు తెలుస్తున్నది కాని సిబ్బంది లోపంవల్ల జరిగేవి హెచ్చాయి ఈ విధంగా సిబ్బంది అజాగ్రత్తవల్ల జరిగే ప్రమాదాలు నూటికి 70 వంతులుంటున్నట్టు రైల్వేశాఖ మంత్రి స్వయంగా చెబుతున్నారు. ఇది చాలా శోచనీయమైన విషయం

సిబ్బందివల్ల లోపం జరగడానికి కారణాలేమై వుంటాయి? తగినంతమంది పనివారు లేకనా? ఉన్నవారి చేతనే ఎక్కువ పని చేయించడం జరుగుతున్నదా? వారిలో క్రమశిక్షణ తగ్గిపోయిందా? లేక వారిలో అజాగ్రత్త, నిర్లక్ష్యం పెరిగాయా? ఒక విభాగానికి మరొక విభాగానికి మధ్య సమన్వయం లేకపోవడం కారణమా? ఈ విషయాలన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించాలి. లోపాలను తొలగించడానికి బృహత్ప్రయత్నం జరగాలి.

ఇటీవల తరచుగా ప్రమాదాలు జరగడంతో ప్రభుత్వం వాటి దర్యాప్తుకు వాంఛూ కమిటీని నియమించింది. ఈ కమిటీ త్వరగా తన నివేదికను సమర్పిస్తే, అసలు లోపం ఎక్కడున్నదో, దాన్ని తొలగించే మార్గం ఏమిటో వెల్లడి కాగలదు. దాని ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకొనడానికి వీలు కాగలదు.

ఇప్పుడు జరుగుతున్న రైలు ప్రమాదాలు ఒకందుకు ప్రజలకు విస్మయకరంగా వున్నాయి. స్టేషన్‌లో నిలిచివున్న ఒక బండిని, వేగంగా వస్తున్న మరొక బండి వచ్చి గుద్దుకోవడంతో ఈ ప్రమాదాలు - దాదాపుగా అన్నీ - జరుగుతున్నాయి. పట్టాలు తొలగడంవల్ల ప్రమాదం వాటిల్లితే దైవికమనో, విద్రోహ చర్య అనో అర్థం చేసుకోవచ్చు. నిలిచివున్న బండిని మరొకటి ఢీకొనడంవంటి వాటిని ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలియడంలేదు. సిబ్బంది అజాగ్రత్తగానే దాన్ని భావించవలసి వస్తున్నది.

ఇటువంటి అజాగ్రత్తవల్ల ప్రమాదాలకు కారకులయ్యేవారిపై కఠిన చర్యలు తీసుకొనడానికి వీలుగా చట్టాన్ని సవరించాలని యోచిస్తున్నట్టు ఇటీవల రైల్వేమంత్రి ప్రకటించారు ఇది మంచి యోచనే. దీనితోపాటు సిబ్బందిలో క్రమశిక్షణను పెంపొందించే చర్యలు గైకొనడం కూడా అవసరం.

సముచిత నిర్ణయం

అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభ సముచిత నిర్ణయమే చేసింది. ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికై జరపదలచిన ప్రత్యక్ష చర్యను అది వాయిదా వేసింది.

అస్సాం నుంచి గిరిజనులకు చెందిన జిల్లాలను విడదీసి వేరే రాష్ట్రం చేయాలని వారి నాయకులు కొంత కాలంగా కోరుతున్నారు. ఆ జిల్లాలకు స్వయం పరిపాలనా ప్రతిపత్తిని వీలైనంత హెచ్చుగా ఇవ్వడానికి కేంద్రం మొదటి నుంచి సంసిద్ధతను చూపింది కాని, ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి అంగీకరించలేదు. అస్సాం కీలకమైన సరిహద్దులో వున్న రాష్ట్రం. దాని స్వరూపం ఇప్పటికే, నాగభూమి ఏర్పాటు కారణంగా, మారింది. దాన్ని ఇంకా కుదించడం దేశ భద్రత దృష్ట్యా మంచిది కాదని కేంద్రం అభిప్రాయం. అంతేకాక, నాలుగైదు జిల్లాలతో వేరే రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తే అది ఆర్థికంగా స్వయంపోషకం కాజాలదని కూడా కేంద్రం భావిస్తున్నది. ఇంతేకాక, అస్సాం పునర్వ్యవస్థీకరణను అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు, రాష్ట్ర ప్రభుత్వంకూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

అయితే, గిరిజన నాయకుల ఆందోళన నానాటికి తీవ్రమౌతున్నది. ప్రత్యక్ష చర్యకు దిగగలమని వారు పదే పదే హెచ్చరికలు చేస్తున్నారు. అందువల్ల కేంద్రం ఏదో విధంగా ఈ సమస్యను పరిష్కరించాలని ప్రయత్నాలు చేస్తున్నది.

అస్సాం నుంచి రెండు కొండ జిల్లాలను విడదీసి ఉపరాష్ట్రంగా నిర్మించాలన్నది కేంద్రం రూపొందించిన కొత్త పథకం. ఆ ఉపరాష్ట్ర ప్రభుత్వానికి శాంతిభద్రతల బాధ్యతను కూడా అప్పగించే పక్షంలో దానికి అంగీకరించడానికి గిరిజన నాయకులు సిద్ధంగానే వున్నట్టు కనిపిస్తున్నది. అయితే, ఇందుకు అస్సాం ప్రభుత్వం సుతరామూ ఇష్టపడడంలేదు.

ఈ ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతున్నది, దీనికి తోడు కేంద్రప్రభుత్వంలో కూడా శ్రీ మురార్జీ దేశాయి వంటివారు అస్సాం పునర్వ్యవస్థీకరణను వ్యతిరేకిస్తున్నారు. ఈ కారణంగా కేంద్రం ఇప్పటికే ప్రకటించవలసివున్న పరిష్కార పథకం వెనుకపట్టింది.

ఈ పరిస్థితిని చర్చించడానికి సమావేశమైన అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభలో భిన్నాభిప్రాయాలు వెలువడ్డాయి. వెంటనే ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని తీవ్రవాదులు కోరుతున్నారు. కాని, కేంద్రానికి మరికొంత వ్యవధి ఇవ్వడం మంచిదని అగ్ర నాయకులు హితవు చెబుతున్నారు. చివరికి నాయకుల మాటే నెగ్గింది.

ఇది ముదావహమే కాని, అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యను కేంద్రం వాయిదా వేస్తూ పోయినకొద్దీ అది క్లిష్టం కాగల ప్రమాదం వున్నది. గిరిజన నాయకులైన తీవ్రవాదులను పోయినపొడుగున అదుపు చేయడం కష్టం కావచ్చు. తీవ్రవాదులది పైచెయ్యి అయ్యే పరిస్థితి వస్తే అస్సాం కల్లోలితం కాక తప్పదు. ఇది జరుగకుండా సమస్యను త్వరలో ఏదో విధంగా పరిష్కరించడం కేంద్రం కర్తవ్యం.

"టుబాకో పనిషత్తు"

నెపోలియన్ ఈజిప్టుపై దండయాత్ర చేస్తున్న రోజులలో యుద్ధభూమిలో నిలబడి ఒక ఫ్రెంచి సైనికుడు పైప్ కాలుస్తున్నాడట. ఒక తుపాకిగుండు తగిలి అతని చేతిలోని పైప్ పగిలి పోయింది. అతడు తాపీగా జేబునుంచి పొగాకుపొడి తీసి ఒక కాగితం ముక్కలో చుట్టి కాల్చడం మొదలుపెట్టాడట.

ఆ విధంగా 1798 ప్రాంతాలలో యాదృచ్ఛికంగా ప్రారంభమైన సిగరెట్టు ఈనాడు కోట్లాది జనాన్ని తన బానిసలుగా చేసుకుంది. 1963లో ప్రపంచం మొత్తంమీద 2119 వందల కోట్ల సిగరెట్లు ఉత్పత్తి కాగా, 1966లో 2382 వందల కోట్లు ఉత్పత్తి అయినట్టు, సగటున ప్రపంచంలో ఒకొక్కడు ఏడాదికి 700 సిగరెట్లు కాలుస్తున్నట్టు ఐక్యరాజ్య సమితివారి అంచనా.

సిగరెట్టుకు మాతృక అయిన చుట్టమీద గురుజాడవారి గిరీశం కొంత రిసెర్చి చేశాడు. గరుత్మంతుడు స్వర్గలోకం నుంచి అమృతం తీసుకు వస్తుండగా ఒక చుక్క నేలమీద పడి అక్కడ పొగచెట్టు మొలిచిందట. దీనికి ఆధారం కావలిస్తే "బృహన్నారదీయం నాలుగో ఆశ్వాసం" చూసుకోమన్నాడు. అంతేకాక, పొగత్రాగనివాడు దున్నపోతై పుట్టున్" అని హెచ్చరించాడు ఈ హెచ్చరికవల్ల కాకపోవచ్చు కాని, అది అమృతోపమానమని భావించి సిగరెట్లు కాల్చేవారి సంఖ్య, నానాటికి హెచ్చుతున్నది.

దానివల్ల క్యాన్సర్‌లాంటి వ్యాధులు వస్తాయని వైద్యులు బెదరిస్తున్నా కాల్చేవారు కాలుస్తూనే వున్నారు. ఒకసారి అలవాటైన తరువాత దాన్ని వదిలించుకొనడం ఎవరితరం?

ఇండియా, మలేసియాల మధ్య సహకారం

ఢిల్లీలో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 28—

మలేసియన్ ప్రతినిధివర్గం భారతదేశం రావడం మూలంగా ఉభయ దేశాల మధ్య సన్నిహిత సంప్రతింపులకు, సహకారానికి ఎక్కువగా తోడ్పడుతుందని విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ ఆశాభావం వ్యక్తపరచారు.

ఇండో-మలేసియన్ ప్రతినిధి వర్గాల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఆ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఇండియా, మలేసియాల మధ్య వున్న సన్నిహిత సంబంధాల విషయం ప్రస్తావించి భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇటీవల కౌలాలంపూర్ సందర్శించడం మూలంగా ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడ్డాయన్నారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒడంబడికకు తుదిరూపం ఇవ్వాల్సిన అవసరం గురించి శ్రీ కౌల్ నొక్కిచెప్పారు.

మలేసియన్ ప్రతినిధివర్గంలో వాణిజ్యం, వ్యాపారాలలో నిపుణులైన వారు కొంత మంది చేర్పబడ్డారని తాము ఆశిస్తున్నట్టు ఆయన తెలియజేశారు, "ఇందుకు మీరు సిద్ధంగా లేరని మేము అర్థం చేసుకున్నాం" అని కూడా ఆయన చెప్పారు. వాణిజ్య ఒప్పందానికి తుది రూపం ఇవ్వడానికి అటువంటి ప్రతినిధి వర్గం వచ్చే నెలలో న్యూఢిల్లీ వస్తుందని తాము ఆశిస్తున్నామని లేక వచ్చే జులైలోగాని లేక ఆగస్టులోగాని భారత ప్రతినిధి వర్గం మలేసియారావడానికి మలేసియా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

వివిధ రంగాలలో సహకారం చేసుకోడానికి నిర్దిష్ట ప్రతిపాదనలను మలేసియన్ ప్రతినిధివర్గం ఎజండాలో ప్రతిపాదించినందుకు శ్రీ కౌల్ తన హర్షాన్ని వెలిబుచ్చారు. ఇక్కడ జరిగే చర్చల కొనసాగింపుగావచ్చే సారి చర్చలు కౌలాలంపూర్‌లో జరుగుతాయని తాను ఎదురుచూస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

విద్య, ఆర్థిక, పారిశ్రామిక, రక్షణ రంగాలలో ఉభయ దేశాలమధ్య సహకారం ఎక్కువజేసుకొనే అవకాశాలను గురించి ఇండియా, మలేసియా దేశాల ప్రతినిధివర్గాల చర్చలు నిన్న ఇక్కడ ప్రారంభమైనాయి.

భారతదేశ సహకారం ఏఏ రంగాలలో మలేసియాకు అవసరమౌతుందో ఆ ప్రతినిధివర్గాలు నాలుగు గ్రూపులుగాచేరి చర్చలు జరుపుతాయి.

ఆ గ్రూపులు వివిధ మంత్రిత్వ శాఖలను జులై 2 లోపల కలుసుకొంటాయి ఆనాటి మధ్యాహ్నం జరిగే విస్తృత సమావేశంలో ఒడంబడికలకు తుది రూపంఇస్తారు.

ఈ చర్చల సందర్భంలో సాంస్కృతిక ఒప్పందం విషయం కూడా చర్చిస్తారు.

ఏడుగురు సభ్యులుగల మలేసియన్ ప్రతినిధివర్గానికి టాన్ శ్రీ కాదిర్ ఖ్యామ్‌సుద్దీన్ నాయకత్వం వహిస్తున్నారు. భారత ప్రతినిధి వర్గంలో మలేసియాలో భారత హైకమిషనరుగా ఉన్న శ్రీ వి. రెహమాన్ కూడా ఉన్నారు. విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్, కౌల్ నాయకత్వం వహిస్తారు.

మలేసియా ప్రతినిధివర్గం జూన్ 29, 30 తేదీలలో శ్రీనగర్ సందర్శిస్తుంది. జులై రెండవ తేదీతో చర్చలు పూర్తి అయిన తరువాత, ఆ ప్రతినిధి వర్గం బొంబాయి వెడుతుంది.

జూన్ నాలుగవ తేదీన బెంగుళూరు వెళ్ళి మరునాడు మద్రాసు చేరుకుంటుంది,

ఢాకాలో ఇండియా, పాకిస్తాన్ సర్వే ఉద్యోగుల సమావేశం సమాప్తి

న్యూఢిల్లీ, జూన్ 28—తూర్పుపాకిస్తాన్, అస్సాం సర్వే అధికారుల మూడు రోజుల సమావేశం మొన్న సాయంత్రం ఢాకాలో ముగిసింది,

సరిహద్దు గుర్తింపుకు సంబంధించిన కొన్ని మ్యాపులపై సంతకాలు జరిగినవని, వాటిని పరస్పరం మార్చుకొన్నారని పాకిస్తాన్ రేడియో తెలియచేసింది.

నవంబర్ మొదటి వారంలో జరగనున్న సమావేశం కార్యక్రమాన్ని కూడా ఈ సమావేశంలో రూపొందించినట్టు ఆ రేడియో తెలియచేసింది.

చెకొస్లొవాకియా, ఇండియాల మధ్య సహకారం

1968-70 ఒడంబడికపై ప్రాగ్‌లో సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 28— ఇండియా, చెకొస్లవాకియాల మధ్య 1968-70 సంవత్సరానికి విద్య, సైన్సు, సాంస్కృతిక రంగాలలో సహకారానికి సంబంధించిన ఒక ఒడంబడికపై మొన్న ప్రాగ్‌లో సంతకాలు జరిగాయి.

సాహిత్యం, సంగీతం, సినిమారంగాలలో పరస్పర సహకారానికి, కళాకారుల బృందాల మార్పిడికి ఈ ఒడంబడిక అవకాశం కల్గిస్తుంది.

సర్పపోషణలో రష్యా శ్రద్ధ

న్యూఢిల్లీ, జూన్ 28— మధ్య ఆసియా ప్రాంతాలలో అత్యధికంగా గరళంకల కొన్ని రకాల సర్పాలను ఉజ్బెకిస్తాన్‌లో ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ప్రభుత్వ రక్షణలో వుంచింది. ఈ ఉత్తర్వు ప్రకారం ఈ సర్పాలను చంపడంపై నిషేధం విధించారు.

అయితే, ప్రత్యేక లైసెన్సులున్న సందర్భాలలో ఈ సర్పాలను వేట ఆడడానికి అనుమతి నిస్తారు.

ఈ పాముల విషాన్ని మందులలో విస్తారంగా వినియోగిస్తారు.

సోవియెట్ యూనియన్‌లో గరళాన్ని ఎక్కువ మొత్తంలో సరఫరా చేసే ప్రాంతాలలో ఉజ్బెకిస్తాన్ మొదటిది. ఉజ్బెకిస్తాన్‌లో సంవత్సరానికి దాదాపు 1.5 కిలో గ్రాముల పాము విషాన్ని సరఫరా చేస్తారు,

ఇందుకోసం రెండువేల అయిదు వందల పాములను పట్టుకొంటారు.

పాముల సంఖ్యను, వాటి వంశీజీని గురించి అధ్యయనం చేస్తున్న నిపుణులు వాటినిపట్టుకొనే కాలాన్ని, సమయాన్ని, సంఖ్యను సిఫారసు చేస్తారు.

శాస్త్రవేత్తలు పాములను పట్టే వారికి సూచనలు ఇవ్వడమేగాక, పాములను పెంచే వనాలలో పని చేసే నిపుణులకు శిక్షణ నిస్తారని టాస్ ఒక ప్రకటనలో వివరించింది,

'పశ్చిమ ఆసియాలో శాంతి సాధన అసాధ్యం కాదు'

ఇజ్రాయెల్ ప్రధాని ఎష్కోల్ ప్రకటన

టెల్‌అవీవ్, జూన్ 28—

పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపన అసాధ్యమని ఇజ్రాయెల్ భావించడం లేదని ప్రధాని లెవిఎష్కోల్ నిన్న లేబర్‌పార్టీ కేంద్రసంఘం సమావేశంలో చెప్పారు.

నవంబరు 22 వ తేదీన భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానంలో శాంతి ఒప్పందానికి ప్రాతిపదిక ఏర్పడినదనిఆయనఅన్నారు.

దాన్ని అరబ్, సోవియెట్ యూనియన్ ఇష్టం వచ్చినట్టుగా వ్యాఖ్యానించరాదని ఆయన అన్నారు.

సంప్రతింపులకు తాము సిద్ధంగా వున్నామని అరబ్-దేశాలు తెలియ జేయడానికి ముందు శాంతియుత పరిష్కారానికి ప్రతిపాదనలు చేయడం నిష్ప్రయోజనమని ఆయన అన్నారు.

రక్షణ మంత్రి జనరల్ మోషే దయాన్ మాట్లాడుతూ సైనిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పరిశీలిస్తే 1967 జూన్ లో యుద్ధం జరగడానికి పూర్వం వున్న పరిస్థితికి అరబ్ రాజ్యాలు చేరినవని అన్నారు.

ఇజ్రాయెల్‌పై తిరిగి దాడి జరిపే ప్రమాదం వున్నదని. అందువల్ల సాయుధ దళాలను పటిష్ఠం చేసుకొనాలని ఆయన అన్నారు, అదే సమయంలో ఎల్‌పాట్‌ను తుద ముట్టించడానికి కూడా కృషి జరగాలని ఆయన ఉద్ఘాటించారు.

40 మైళ్లు దూరం ప్రయోగించగల రాకెట్లు ఈ జిప్టు వద్ద కలవని ఆయన అన్నారు,

ఈ ఆయుధాల ప్రాముఖ్యాన్ని ఇజ్రాయెల్ నిర్లక్ష్యం చేయరాదని జనరల్ దయాన్ అన్నారు.

1967 జూన్‌లో యుద్ధం జరిగినప్పటి నుంచి జరిగిన సంఘర్షణలలో ఈ క్రింది విధంగా నష్టాలు సంభవించినట్టు దయాన్ తెలియజేశాడు.

అరబ్‌ల వైపున 775 మంది మరణించి 626 మంది గాయపడగా, 184 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. 617 మంది గాయపడినారు.

మైసూరు శాసనమండలికి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఇ. ఎద్కే ఎన్నికైనట్టు మీక్‌పూర్ వార్త.

శ్రీ తిమ్మారెడ్డి వ్యవహారంలో కొత్త మలుపు

(1 వ పేజీ తరువాయి)

నైనా అనవసరపు ప్రకటనలేవైనా చేయబడి వుంటే, మనం ఒక తీర్మానాన్ని చేసి, సభా హక్కుల ఉల్లంఘన క్రింద గాని, చట్టబద్ధంగా గాని, చర్య గైకొనాలని లోక సభను కోరడమే మనం చేయగలిగింది.

"ఇంతకుమించి ఏ శాసన సభా సభ్యుని మీదగాని, పార్లమెంట్ సభ్యునిమీద గాని సభా హక్కుల ఉల్లంఘన వుండజాలదు" అని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగం కింద పరిస్థితి అంత స్పష్టంగా వున్నప్పుడు ఈ తీర్మానాన్ని అనుమతించడం పొరపాటని శ్రీ సి. వి. కె. రావు (ఇండిపెండెంట్), శ్రీ రత్న సభాపతి (డి. ఎస్) అన్నారు.

స్పీకర్: ఒకతీర్మానాన్ని అనుమతించేది లేనిది, చర్చకు అనుమతించేది లేనిది పరిశీలించడం నా పని,

శ్రీ రత్న సభాపతి ఈ తీర్మానంపై ప్రసంగాన్ని కొనసాగిస్తుండగా, సభ్యుడు మాట్లాడే అనుమతిని తనకుంచి గైకొనవలసిందే స్పీకర్ అన్నారు.

స్పీకర్: ఒక ఆనవాయితీ వున్నందున సభకు సమాచారం తెలియడానికి నేను చదివి వినిపించాను. దీనిలో సభాహక్కుల ఉల్లంఘన అనేది లేదు. పార్లమెంట్ సభ్యుడేవైనా సభాహక్కులను ఉల్లంఘించినది, లేనిది పరిశీలించవలసింది పార్లమెంటే. ఈ మేరకు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి, దానిని లోకసభకు పంపడానికి మీకు హక్కు వున్నది.

శ్రీ వెంకటేశం (పి. డి. ఎం.): ఈ సభకు సంబంధించిన విషయాన్ని గురించిన చర్చను లోకసభ స్పీకర్ అనుమతించగా, లోకసభలో జరిగిన విషయంపై చర్చను ఈ సభ స్పీకర్ కూడా అనుమతించవచ్చు, ఈ విషయం సభాపరిధిలో లేదనే విషయాన్ని నేను అంగీకరిస్తాను. అయితే, అక్కడ దానిని అనుమతించారు. మనం కూడా ఇక్కడ అనుమతించాలి.

స్పీకర్: లోకసభ స్పీకర్ తన సొంత కారణాలపై తగినదిగా భావించి, చర్చకు అనుమతించారు. నేను న్యాయమని భావించిన ప్రాతిపదికపై నిర్ణయించడం మన విధి అయిన దానిని న్యాయమని భావించారు. అనుమంతించారు. నేను భావ్యమని భావించిన విధంగా నేను చేస్తాను.

రెండవ తీర్మానం ప్రతిపాదన

శ్రీయుతులు జి. వెంకటరెడ్డి, జి. సత్యనారాయణ, కె. సి. శ్రీరంగయ్యచెట్టి, ఎం. వి. రాజారావు, వి. ముసిస్వామప్ప, సిహెచ్. మల్లికార్జున, కె. ప్రభాకరరావు, ఎ. రామిరెడ్డి, టి. నాగేశ్వరరావు, కె. సోమేశ్వరరావు, టి. వి. ఎస్. బలపతిరావు (వీరందరు కాంగ్రెసు సభ్యులు), డి. వెంకటేశం (పి. డి. ఎం.) "పేట్రియట్" ప్రతినిధిపై తీర్మానాన్ని ప్రతిపాదించారు.

స్పీకర్ ఈ తీర్మానాన్ని చదివి వినిపించగా, జనసంఘం సభ్యుడు శ్రీ ఎ. మాధవ రావు ఇలా అన్నారు:

"శ్రీ తిమ్మారెడ్డి సభాహక్కులకు భంగం కలిగినట్టు చెప్పబడుతున్నందున, సభా హక్కుల తీర్మానాన్ని కొనితావలసిన వారు శ్రీ తిమ్మారెడ్డి, ఇతర సభ్యులు దానిని ఎలా కొనితాగలరు?"

శ్రీ సి. వి. కె. రావు: శ్రీ తిమ్మారెడ్డికి స్వయంగా అభ్యంతరం లేదు.

స్పీకర్: శ్రీ మురార్జీ దేశాయ్‌పై శ్రీ సి. వి. కె. రావు సభాహక్కుల తీర్మానాన్ని తెచ్చారు. శ్రీ సి.వి.కె.రావు సభాహక్కులకు సవ్వం వాటిల్లినదేమో నాకు తెలియదు.

సి. వి. కె. రావు: నేను ఈ సభలోని సభ్యుణ్ణి. శ్రీ మురార్జీ చెప్పినదానివల్ల శాసన సభ్యులందరి హక్కులకు సవ్వం జరిగింది.

స్పీకర్: సభాహక్కుల తీర్మానాన్ని సభలోని సభ్యుడెవరైనా ప్రతిపాదించవచ్చు.

బి. రత్నసభాపతి: శ్రీ తిమ్మారెడ్డి సభా హక్కులకు భంగం కలిగిందంటూ పత్రికా ప్రతినిధులపై తెచ్చిన తీర్మానం ఇది. శ్రీ తిమ్మారెడ్డి చేసినట్టు చెప్పబడిన ప్రకటను గురించి మేము కూడా వాయిదా తీర్మానాలు ప్రతిపాదించాము. వాటిని అన్నింటిని కలిపి. మొత్తం విషయాన్ని చర్చిస్తే బాగుంటుంది.

స్పీకర్: ఇవన్ని ఒకదానిలో మరొకటి దుణుపబడి వున్నవి. నేను మీతో ఏకీభవిస్తున్నాను. వాయిదా తీర్మానాలకు సంబంధించి సంతవరకు, సభా హక్కుల తీర్మానాలకు సంబంధించినంతవరకు వాటికి ఒకదానిలో మరొక దానికి సంబంధమున్నది. డాక్టర్ టి. ఎస్. మూర్తి తీర్మానానికి సంబంధించి సంతవరకు పెద్ద విశేషమేమీ లేదని నేను చెప్పగలను. ఆ విషయాన్ని గురించి నేను ఆయనతో చెప్పాను. ఈ తీర్మానం విషయంలో ప్రాథమికమైన కేసు వున్నట్టు లేనిది తెలుసుకొనాలి.

రత్నసభాపతి: చర్చను అనుమతిస్తున్న విధానం ఏక పక్షంగా వుండవచ్చునని నాకు భయంగావున్నది.

స్పీకర్: విషయం గుణగణాలపై చర్చించడానికి నేను అనుమతించలేదు, సాంకేతిక విషయాలకు మాత్రమే నేను కట్టుబడి వుంటాను.

రత్నసభాపతి: ఇది ఒక ప్రయోగం, వేచి చూద్దాం.

స్పీకర్: ఢిల్లీ పత్రిక "పేట్రియట్"లో ఈ వార్త వచ్చిన విషయాన్ని గుర్తించాలి. మంత్రి హోదాలో తనకు కేటాయించిన విధులను నిర్వహించడంలో శ్రీ తిమ్మారెడ్డి చేసిన ఏ ప్రకటనను అది ప్రస్తావించలేదు. ఈ విషయాలన్నింటిని వాస్తవమని భావించినా, సభా హక్కుల సంఘానికి దీనిని నివేదించడానికి ఈ విషయంలో ఏమైనా "కేసు" వున్నదా లేదా అనేది సమస్య.

శ్రీ జి. వెంకటరెడ్డిని మాట్లాడ వలసిందిగా స్పీకర్ కోరారు. హరిజనులను గురించి శ్రీ తిమ్మారెడ్డి చెప్పాడనే ప్రకటన పేట్రియట్ పత్రికలో ప్రచురితమైందని శ్రీ వెంకటరెడ్డి చెప్పాడు. ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: రాష్ట్రంలో రాజకీయ రంగంలో రాజకీయ పార్టీలు, వ్యక్తులు పని చేస్తున్నారు. అందువలన ఒక ప్రకటన చేసేటప్పుడు ప్రతివారు బాధ్యతతో వ్యవహరిస్తారని ఆశిస్తారు. ఆయన చెప్పాడో లేదోగాని, శ్రీ తిమ్మారెడ్డి చెప్పాడని ఒక ప్రకటన పత్రికలలో వచ్చింది. దానితో దేశవ్యాపితంగా ఉద్రేకం పెరిగింది. శ్రీ తిమ్మారెడ్డి ఆ ప్రకటన చేశారని చెప్పబడింది...

శ్రీ రత్న సభాపతి: సభ్యులు ఆ సమస్య మంచి చెడ్డలలోకి వెళ్తున్నారు. అంతే గాని, మీరు చెప్పినట్టు సాంకేతిక విషయాలకు అయన కట్టుబడి ఉండడం లేదన్నారు.

స్పీకర్: వారి పార్టీ సమావేశంలో ఒక ప్రకటన చేసినా లేక బయట పత్రికలకు ఒక ప్రకటన చేసినా, అవి సభా హక్కుల సమస్య క్రిందకురావు. అందుకు శ్రీ తిమ్మారెడ్డికి బయట మార్గం ఉంది.

శ్రీ జి. వెంకటరెడ్డి: ఈ విధమైన రిపోర్టులను మీరు దేశంలో అనుమతిస్తే,

స్పీకర్: సభాహక్కుల సమస్య వరకే నాకు సంబంధం, శ్రీ తిమ్మారెడ్డిపై దాడిజరిగితే, పరువునష్టం దావా వేయడానికి ఆయనకు చట్టద్వారా అవకాశం ఉందన్నారు. సభ వెలుపల ప్రకటనలు చేసినప్పుడు, సభా హక్కుల సమస్య ఎక్కడిది?

శ్రీ జి. వెంకటరెడ్డి: దేశంలో ఇటువంటి ప్రకటనలు చేయకుండా అరికట్టాలి.

శ్రీ రత్నసభాపతి: ఏదైనా ప్రకటనకు నమ్మకం, ఏ వర్గంద్వారా వచ్చింది అనేది ముఖ్యమని క్రితం రోజున మీరు చెప్పారు. నోటీసులో ఈ విషయాలు తెలియజేయలేదు, అందువలన దానిని అనుమతించడానికి తగిన విషయంలేదు.

స్పీకర్: తమ తీర్మానంలో వారు స్పష్టంగా తెలియజేశారు.

శ్రీ లచ్చన్న: 24 గంటల క్రితం, శాసనసభ వెలుపల ఎవరు ఏమి చెప్పినా, మనకు సంబంధం లేదని మీరు రూలింగ్ ఇచ్చారు. ఇప్పుడు ఈ తీర్మానాన్ని ఎలా అనుమతిస్తారు?

స్పీకర్: అదే విషయం నేనూ అడుగుతున్నాను.

లచ్చన్న: నేను కొంచెం ఆలస్యంగా వచ్చాను—నేను విచారిస్తున్నాను.

జి. వెంకటరెడ్డి: దేశంలో ఇటువంటి విషయాలనుగురించి అనుమతిస్తే, శాసనసభ్యులను, ప్రజలను రక్షణ ఉండదు.

స్పీకర్: నా నిర్ణయాన్ని జులై ఒకటవ తేదీన ప్రకటిస్తాను.

కొంతమంది సభ్యులు లేచి మాట్లాడబోగా, స్పీకర్ ఎజండాలోని తరువాత అంశాన్ని చర్చకు తీసుకున్నారు.

విదేశాలలోని భారతీయ విద్యార్థులు

సగానికి పైగా అమెరికాలో ఉన్నట్టు సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 28—విదేశాలలోవున్న భారతీయ విద్యార్థులలో సగానికిపైగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వున్నట్టు ఇటీవల జరిపిన సర్వేలో వెల్లడైంది.

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలికి చెందిన శాస్త్రీయ, సాంకేతిక వ్యక్తుల డైరెక్టరేట్ ఈ సర్వే జరిపింది.

1967 సంవత్సరం ప్రారంభంలో అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాలలోను, సంస్థలలోను అధ్యయనం, పరిశోధన, శిక్షణ పొందుతున్న భారతీయ విద్యార్థులు సుమారు ఏడు వేల అయిగు వందలమంది వున్నారు. ఇందులో సుమారు సగంమందిఇంజనీరింగ్, టెక్నాలజీ రంగాలలో వున్నారు. శాస్త్రవేత్తలుగా నాల్గవ వంతు, వైద్యరంగంలో ఎదవ వంతు వున్నారు.

సాంఘికశాస్త్రాలు. హ్యూమానిటీస్ రంగాలలో 750 మందికిపైగా వున్నారు. మేనేజిమెంట్ వ్యవహారాలు అధ్యయనం చేస్తున్న వారు మూడు వందలకు పైగా వున్నారు.

చెకొస్లావాకియాలో పత్రికలపై సెన్సార్ షిప్ రద్దు

ప్రాగ్, జూన్ 28— చెకొస్లావాకియా పార్లమెంట్ పత్రికలపై సెన్సార్ షిప్ రద్దు చేసింది. పత్రికలలో ఆర్థిక, ప్రభుత్వ రహస్యాలను ప్రచురిస్తే అందుకు వార్తా పత్రికల ఎడిటర్లపైనే బాధ్యత వుంటుంది.

బెండపూడి సర్పంచ్ హత్యకేసు

హైకోర్టుచే నిందితులకు బెయిల్ నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జూన్ 28— బెండపూడి గ్రామానికి

ఇండియాకు బ్రిటన్ 28.8 కోట్ల ఋణం

ఢిల్లీలో రెండు ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 28—

ఇండియాకు బ్రిటన్ కొత్తగా 28.8 కోట్ల రూపాయల మేరకు ఋణసహాయం చేస్తుంది. ఈ మేరకు ఇక్కడ రెండు ఒప్పందాలపై సంతకాలు జరిగినవి.

ఒక ఒప్పందంక్రింద లభించే 15 కోట్ల రూపాయలను సాధారణ ప్రయోజనాలకు, రెండవ ఒప్పందంక్రింద లభించే ఋణాన్ని ఋణాలకు చెల్లించడానికి వినియోగిస్తారు.

ఈ ఒప్పందంపై బ్రిటిష్ హైకమిషనర్ జాన్‌ఫ్రీమన్, భారత ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ వి. పటేల్ సంతకాలు చేశారు.

బ్రిటన్‌కు ఋణాలను తిరిగి చెల్లించడానికి గత 18 మాసాలలోను ఇండియాకు బ్రిటన్ ఋణమివ్వడం ఇది మూడవసారి అని ఫ్రీమన్ చెప్పారు. దీనివల్ల ఇండియా విదేశ మారక ద్రవ్యంలో ఏర్పడిన కిష్టపరిస్థితి కొంతవరకు సడలగలదని ఫ్రీమన్ చెప్పారు.

భవిష్యత్తులో కూడా బ్రిటిష్ ప్రభుత్వం ఇదేవిధంగా ఋణాలు అందజేయగలదని ఫ్రీమన్ హామీ నిచ్చారు.

శ్రీ పటేల్ బ్రిటిష్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఇండియాకు బ్రిటన్ ఇప్పటి వరకు 35 కోట్ల పౌనుల మేరకు ఋణ సహాయం చేసినదని అన్నారు.

బ్రిటన్ ఆర్థికంగా ఎన్ని చిక్కులను ఎదుర్కొంటున్నా ఈ ఋణ సహాయం చేస్తున్నందుకు ఇండియా తరఫున ఆయన కృతజ్ఞత చెప్పారు.

జంటనగరాలలో తక్కువ ధరకు మేలిరకం బియ్యం

రేషన్ షాపులద్వారా జులై 1 నుంచి సరఫరాకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28 — జంటనగరాలలోని రేషన్ షాపుద్వారా జులై 1 వ తేదీ నుంచి మేలిరకం బియ్యాన్ని కిలో రు. 1-05 పైసలకు అమ్మడం జరుగుంది.

రెవిన్యూ, సివిల్ సప్లయిల మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు పత్రికల వారితో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

మేలిరకం బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినదని మంత్రి వివరించారు. బియ్యం ధరల పెరుగుదల నిరోధానికి, రేషన్‌షాపులకు మేలిరకం బియ్యం విరుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కార్డు హోల్డర్లకు మాత్రమే ఈ బియ్యం సప్లయిచేయబడగలదని ఆయన చెప్పారు.

చండీఘర్ సమస్య

కేంద్రం నుంచి ఇటీవల ఎట్టి సర్క్యులర్ జారీ కాలేదట

న్యూఢిల్లీ, జూన్ 28— చండీఘర్ భావి ప్రతిపత్తిపై ప్రధాని మధ్యవర్తిత్వం ప్రతిపాదనను గురించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పంజాబ్‌కు గాని,హరియానాకు గాని ఎట్టి సర్క్యులర్ పంపలేదు.

దాదాపు ఎనిమిది నెలల క్రితం ఆ విషయంలో సంబంధంగల ప్రభుత్వాలకు ఒక లేఖ పంపడం జరిగిందని అధికార వర్గాలవారు నిన్న ఇక్కడ చెప్పారు. బహుశా ప్రధాని అనుసరించే నిదానాన్ని వివరంగా తెలియజేసి వుండవచ్చునని భావిస్తున్నారు.

అయితే, రావు బీరేంద్రసింగ్ ప్రభుత్వశాఖలలో హరియానా అసెంబ్లీ మధ్యవర్తిత్వాన్ని తిరస్కరిస్తూ చేసిన తీర్మానం నిమిత్త కేంద్రం ఈ విషయంలో ఎట్టి అదనపు చర్యలు గైకొనలేదట.

ఆంధ్ర బ్యాంకి ఛైర్మన్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

మేనేజిమెంటువారికి, బ్యాంకుల పనివారల యూనియన్‌లకు జరిగిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం "ఏ" తరగతి బ్యాంకులు ఇవ్వవలసిన అదనపు జీతభత్యాలను బ్యాంకి యివ్వడంవల్ల తదనుగుణంగా అఫీసర్లకు కూడా జీతభత్యాలను పెంచడం. ఈ జీతభత్యాలు భావి క్రింద 1967 సంవత్సరంలో అంతకుముందు సంవత్సరం కన్న 10 లక్షల రూపాయల ఖర్చును అదనంగా భరించవలసివచ్చింది. ఇంత ఎక్కువ ఖర్చునుభరించవలసివచ్చినప్పటికీ, 1967 లో బ్యాంకుకు వచ్చిన లాభాలు సంతృప్తికరంగాను, క్రిందటి సంవత్సరం వలెనే 8% డివిడెండును యివ్వడానికి వీలుగాను ఉండివుండినవి.

బ్యాంకుకు ఇన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటు వారివద్ద నుంచి రు 7,60,000 లు ముందరా రావలసి వున్నది. 1958 వ సంవత్సరం నుంచి ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటువారి అనుమతితో బ్యాంకు అవలంబిస్తున్న లెఖ పద్ధతిని ఇప్పుడు వారు తప్పని త్రోసివేసి, బ్యాంకుకు రావలసిన రు 7, 60,000 లు మొత్తాన్ని దిగబట్టినారు. డిపార్టుమెంటు తీసికొన్న చర్య న్యాయబద్ధం కాదని బ్యాంకి ఉన్నతాధికారులకు అప్పీలు చేసివున్నది. ఈ అప్పీలు మీద ఇంకా తీర్పు రాలేదు. ఇది ఇలా వుండగానే ఈ రు. 7,60,000 ల మొత్తాన్ని 1967 వ సంవత్సరంలోని నికర లాభం నుంచి పూర్తిగా తగ్గించి, మిగిలిన నికరాదాయం నుంచి డివిడెండును ఇవ్వమని ఆదేశించారు. ఈ కారణంవల్ల బ్యాంకి బ్యాలన్సుషీటులో చూపిన లాభం ఉండవలసినదానికన్నా తక్కువగా వున్నది. అందువల్ల బ్యాంకి డివిడెండు అదివరకు యిస్తున్న 8% నుంచి 3.8%కు తగ్గింది.

పూర్వంవలెనే 1967లో కూడా బ్యాంకి వ్యాపారం సంతృప్తికరంగానే వున్నది. 1966లో 36.96 కోట్ల రూపాయలుగా వున్న డిపాజిట్లు 1967 సంవత్సరం అఖరుకు 39.68 కోట్ల రూపాయల వరకు పెరిగినవి. బ్యాంకు లాభాలు పైన చెప్పిన అదికఖర్చులు భరించిన తరువాత కూడా సంతృప్తికరంగానే వున్నవి. 1967లో ఇచ్చిన డివిడెండు తగ్గుదల కేవలం తాత్కాలికమైనదే. బ్యాంకి పురోభివృద్ధి అత్యున్నత స్థాయిలో ఉన్నకారణంచేత, 1968వ సంవత్సరం నుంచి తిరిగి పూర్వపు పద్ధతిలోనే 8% డివిడెండు తప్పక ఇవ్వగలరని విశ్వసించబడుతున్నది.

(మరికొన్ని వార్తలు 6 వ పేజీలో)

బంజరు భూముల పంపిణీపై అనధికార తీర్మానం

అసెంబ్లీలో అసమగ్రంగా చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28— బంజరు భూముల పంపిణీపై ఒక అనధికార తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ నేడు అసమగ్రంగా చర్చించింది. బంజరు భూముల పంపిణీపై బహిరంగ విచారణ జరిపించాలని పలువురు సభ్యులు సూచించడం జరిగింది.

బంజరు భూముల పంపిణీలో విపరీతమైన జాప్యం జరుగుతున్నట్టు శ్రీ దనేకుల నరసింహం, శ్రీ రావిపాటి మహానంద, శ్రీ రజాబ్ అలీ ప్రభృతులు వివరించారు. పరిస్థితి అవసరాలకు తగినంత నిబ్బందికూడా లేరని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) టెనెన్సీ, వ్యవసాయ భూముల రెండవ సవరణ బిల్లును శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించారు. భూమిలేమ్మకం లేదా కొనుగోలుకు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ మంజూరు తొలగింపుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది.

ప్రెసిడెంట్ నాసర్ రష్యా పర్యటన

మాస్కో, జూన్ 28— ఆరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ సోవియెట్ యూనియన్‌లో అధికార రీత్యా పర్యటించడానికి జులై నాలుగవ తేదీన ఇక్కడకు రాగలరని టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

ఆయనకు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం, సుప్రీం సోవియెట్, ప్రభుత్వం ఆహ్వానించినట్టు టాస్ తెలియజేసింది.

దేశరక్షణలో భారత నౌకాదళం పాత్ర

బొంబాయి సభలో ఉప ప్రధాని ప్రస్తుతి

బొంబాయి, జూన్ 28—

విశాలమైన భారత భూమిని రక్షించడమే గాక, దేశంలోకి దొంగ రవాణా జరగకుండా అరికట్టడంలో కూడా "అంకితమై గట్టిగా కృషి" చేస్తున్నందుకు భారత నౌకాదళాన్ని ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు కొనియాడారు.

నావల్ డాక్యార్డ్‌వద్ద నౌకాదళానికి చెందిన అధికారుల, సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఆ విషయం చెప్పారు. శ్రీ మురార్జీ ఇక్కడకు వచ్చిన సందర్భంగా ఆయన గౌరవార్థం గౌరవ వందనం ఇవ్వబడింది.

"మీకు మీ బాధ్యతలను తీవ్ర పరిస్థితులలో నెరవేరుస్తున్నారు. దీర్ఘకాలం మీరు అన్ని కష్టాలను ఎదుర్కొని సముద్రం మీద ప్రయాణంచేస్తారు. ఈ పనులన్నీ దేశభక్తితో మీరు చేస్తున్నారు." అని కూడా శ్రీ మురార్జీ చెప్పారు.

మీ సేవలుచూచి దేశం గర్వపడుతోందని, దేశాన్ని మీరు రక్షించగలరనే విశ్వాసంతో దేశం ఉందని కూడా ఆయన చెప్పారు.

దేశంలో గత దశాబ్దంలో కొంత అలసత్వం ఏర్పడిందని, కాని నైనీయులు,పాకిస్తానీయులు దాడి చేయడంతో ప్రజలనుంచి ఆ అలసత్వం తొలగిపోయిందని ఆయన చెప్పారు.

ఏ మూల నుంచి వచ్చినప్పటికీ, ఎటువంటి ప్రమాదాన్నైనా ఎదుర్కొనడానికి రక్షణదళాలు సర్వదా సిద్ధంగా వుండాలని ఆయన ఉద్బోధించారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి భారత నౌకాదళం ఉన్నత సాంప్రదాయాలను నెలకొల్పిందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిలో ఆ సాంప్రదాయాలకు మరింత ప్రాముఖ్యం ఇవ్వబడిందని ఆయన చెప్పారు.

వైస్ అడ్మిరల్ శ్రీ ఎస్. ఎం. నందా తోలుత ఉప ప్రధానికి స్వాగతం చెప్పారు.

అమెరికన్ పౌర హక్కుల నాయకుని నిరాహారదీక్ష

వాషింగ్టన్, జూన్ 28— పేదల అవసరాలను గుర్తించేటట్లు చేయడానికి తాను జైలులో నిరాహారదీక్ష ప్రారంభించినట్టు అమెరికా పౌర హక్కుల ఉద్యమం నాయకుడు రాల్ఫ్ అబెర్నాథ్ ప్రకటించారు.

అమెరికాలో ఇటీవల జరిగిన పేదల యాత్రకు నాయకత్వం వహించిన అబెర్నాథ్ ఒక ప్రకటనచేస్తూ జైలులో తానింకా 20 రోజులు వుండవలసివున్నదని, ఈ కాలంలో కనీసం 18 రోజులు ఆహారం తీసుకొనబోనని చెప్పారు.

మంచినీరు, అవసరమైతే మందులు మాత్రమే తాను తీసుకొనగలనని ఆయన అన్నారు.

రాల్ఫ్ అబెర్నాథ్‌ను గతసోమవారంనాడు అమెరికన్ కాంగ్రెసు భవనం సమీపంలో అరెస్టు చేశారు.

పోతురెడ్డిపల్లి సమీపంలో బస్సు బోల్తా

నూజివీడు, జూన్ 28—ఏలూరు నుంచి ముసునూరు, పోతురెడ్డిపల్లల మీదుగా నూజివీడు వెడుతున్న ప్రయాణీకుల బస్సు నేడు పోతురెడ్డిపల్లి చెరువు సమీపంలో తలక్రిందులైన దుర్ఘటనలో డ్రైవరుతో సహా 20 మంది ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు.

తాలూకా కాంగ్రెసు కార్యదర్శి వారిని వైద్య చికిత్స నిమిత్తం నూజివీడు తీసుకు వెళ్ళారు.

హరిజన హాస్టల్స్ తీరుతెన్నుల పరిశీలనకు త్వరలో కమిటీ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 27—

హరిజన హాస్టల్స్ పనిచేసే విధానాన్ని పరిశీలించడానికి త్వరలో ఒక కమిటీ ఏర్పాటు కానున్నట్టు, నేటి సాయంత్రం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం సమావేశంలో వ్యక్తమైన ఏకాభిప్రాయం వల్ల తెలుస్తున్నది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 20 సంవత్సరాలుగడచినప్పటికీ, అంటరానితనం ఇంకా ప్రబలంగా వుండడంవల్ల పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

శాసనసభ్యులు శ్రీ పోతుల గున్నయ్య ప్రసంగిస్తూ, శ్రీకాకుళంలో ఒక మున్సిఫ్ మేజిస్ట్రేటు ఇల్లు దొరకలేదని, అతను హరిజనుడు కావడమే అందుకు కారణమని ఆరోపించారు.

సభ్యుల సందేహం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, హరిజనులకు అన్ని విధాలా సహాయం చేయగలమని హామీనిచ్చారు. గత మూడు ప్రణాళికలలోను,నాలుగవ ప్రణాళికా కాలంనుంచి హరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ఏ విధంగా నిధులను ఖర్చు చేస్తున్నదో ముఖ్యమంత్రి వివరించారు.

హౌసింగ్ బోర్డునుంచి గృహాల కేటాయింపు విషయంలో కొంత శాతం రిజర్వు చేయాలన్న ప్రతిపాదనను పరిశీలించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

బోర్డుకు ఒక హరిజనుని నామినేట్ చేసే ప్రతిపాదనను కూడా పరిశీలించడం జరగగలదని ఆయన హామీ నిచ్చారు.

శ్రీయుతులు డి. ప్రకాశం, శ్రీ స్వర్ణ వేమయ్య, కె. మునుస్వామి,శ్రీమతి ఈశ్వరీ బాయి, సుమిత్ర, సంగం లక్ష్మీబాయి ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, హరిజనులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి హామీ నిచ్చారు.

రిజర్వేషన్లతోసహా హరిజనులకు సంబంధించిన అన్ని సమస్యలను, రాష్ట్రస్థాయిలో లేదా జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన ప్రత్యేక విభాగం పరిశీలించగలదని అన్నారు.

పశ్చిమ ఆసియా పరిస్థితి

టెల్‌అవీవ్, జూన్ 28 — ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబ్బాఇబన్ నిన్న హేగ్‌లో పశ్చిమ ఆసియాలో సమితి జరిపినట్టు శాంతిదూత గున్నర్ జారింగ్‌తో చర్చలు ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటించారు.

డాక్టర్ జారింగ్ ఆహ్వానంపై ఈ సమావేశం జరిగినదని. వారు పశ్చిమ ఆసియా పరిస్థితిని గురించి చర్చించారని ఆయన తెలియజేశారు.

తీవ్రవాద కమ్యూనిస్టు పార్టీ అవతరణ

అనివార్యమని పరిశీలకుల భావన

మార్క్సిస్టు పార్టీ నుంచి శ్రీ నాగిరెడ్డి ప్రభృతుల బహిష్కరణ పర్యవసానం

న్యూఢిల్లీ, జూన్ 28—

మావో భాష్యం చెప్పిన విధంగా మార్క్సిజం-లెనినిజాన్ని విశ్వసిస్తూ రివిజనిస్టులు, నియో,రివిజనిస్టుల బారి నుంచి ప్రపంచాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా గల "తీవ్రవాద కమ్యూనిస్టు పార్టీ" అవతరణ వార్త త్వరలో విజయవాడ నుంచి గాని లేదా కలకత్తా నుంచి గాని ప్రకటించబడగలదని తెలుస్తున్నది.

నాలుగేళ్ళక్రితం ఏర్పడిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంపై షిల్లాంగ్‌లో జరిగిన పార్టీప్లీనం సమావేశంలో తీవ్రవాదులు తరుగుబాటు చేసిన విషయం పాఠకులకు విదితమే.

తీవ్రవాదులు తమ మద్దతుదార్ల సమావేశాన్ని విజయవాడలో 29వ తేదీన, కలకత్తాలో వచ్చే నెలలోనే ఏర్పాటు చేయడం జరిగింది.

రెండు వేర్వేరు సమావేశాలను జరపబోతున్నప్పటికీ, "కమ్యూనిస్టు విప్లవవాదుల" అఖిలభారత సమన్వయ సంఘాన్ని పార్టీ నిర్వాహకులు ఏర్పాటుచేశారు. దేశంలో తీవ్రవాదులందరితోను ప్రస్తుతం సమావేశం నిర్వాహకులు సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొంటున్నారు.

తమ పార్టీ నిర్మాణ కార్యక్రమం దాదాపు పూర్తి అయినట్టు తీవ్రవాదుల వర్గాలు తెలియజేశాయి.

సమైక్య కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం "విచ్ఛిన్నకరమైన, నిరంకుశమైన విధానాలు" అవలంబిస్తున్నట్టు విమర్శలో 1964 జూన్‌లో మాత్రమే మార్క్సిస్టులు శ్రీయుతులు పి. సుందరయ్య, ఎ. కె. గోపాలన్, ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్, జ్యోతిబసు ఎమ్. బసవపున్నయ్యల నాయకత్వాన పార్టీ నుంచి చీలిపోవడం జరిగింది.

ఇప్పుడు మార్క్సిస్టుపార్టీ నాయకత్వంపై ఇదే విధమైన ఆరోపణలను "మార్క్సిస్టులో" లోని ఒక వర్గంవారు ప్రస్తుతం చేయడం జరుగుతున్నది.

ఈ పరిణామం పర్యవసానం తీవ్రంగా వుండగలదని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య కూడా "అంగీకరించడం" జరిగింది. పార్టీనుంచి తీవ్రవాదులు వీడిపోవడం దేశంలో మార్క్సిస్టు పార్టీ ఉద్యమానికి ముఖ్యంగా తమ పార్టీకి గట్టి స్థావరమైన ఆంధ్రప్రదేశ్‌లో "గట్టిదెబ్బ" కాగలదని శ్రీ సుందరయ్య అంగీకరించారు.

పార్టీనుంచి శ్రీ టి. నాగిరెడ్డి ప్రభృతులను బహిష్కరించడం పట్ల శ్రీ సుందరయ్య ఎట్టి వివారాన్ని వ్యక్తం చేయలేదు.

తమ తప్పులను సవరించుకొనడానికి అనేక అవకాశాలను ఇచ్చినప్పటికి శ్రీ నాగిరెడ్డి, ఆయన అనుచరులు పార్టీ ఆదేశాలను ధిక్కరించడం మానలేదని. వారిపై గైకొనబడిన క్రమశిక్షణ చర్య సక్రమమైనదేనని శ్రీ సుందరయ్య తమ చర్యను సమర్థించుకొన్నారు.

త్రివేండ్రంలో ఫ్రంట్ సమన్వయ సంఘం చర్చలు

అందరికీ అమోదయోగ్యమైన కార్యక్రమంపై ఇంకా నిర్ణయానికి రానిస్థితి

త్రివేండ్రం, జూన్ 27—ప్రస్తుతం ఏర్పడిన విభేదాలను కనీసం ప్రస్తుతానికైనా విస్మరించి, అందరికీ అమోదయోగ్యమైన కార్యక్రమం రూపొందించే విషయమై రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఏడు పార్టీల ఫ్రంట్ సమన్వయ సంఘంలో ఇంకా ఎట్టి నిర్ణయానికి రావడం జరగలేదు.

18 గంటల పాటు సుదీర్ఘమైన చర్చలు జరిగినప్పటికీ, చర్చలో ఏ మాత్రం పురోగతి కానరావడంలేదు.

గత కొద్ది నెలలుగా ఫ్రంట్‌లోని వివిధ పార్టీల మధ్య పరస్పరం చేసుకొనబడుతున్న ఆరోపణలు ముఖ్యంగా మితవాద కమ్యూనిస్టు మంత్రి శ్రీ టి. వి. థామస్‌పై, ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, శ్రీ ఎ. కె. గోపాలన్‌లు చేసిన ఆరోపణలు, ప్రత్యారోపణల విషయమై ఈ రెండు రోజుల సమావేశంలో ప్రధానంగా చర్చించడం జరిగింది.

అస్సాం పర్వత ప్రాంతాల సమస్య

అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభ వైఖరి

తురా (గారో హిల్స్), జూన్ 27— పర్వత ప్రాంతాలకు ప్రత్యేకంగా రాష్ట్రం కావాలన్న తమ కోర్కెను మద్దతుగా ఆందోళన జరపబోయేముందు, పర్వత ప్రాంతాల సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారం ప్రకటించడానికి కేంద్రప్రభుత్వానికి మరికొంత వ్యవధి నివ్వాలని నేడిక్కడ జరిగిన అఖిలపక్ష పర్వత ప్రాంతాల నాయకుల మహాసభలో అంగీకరించడం జరిగింది.

అస్సాం పునర్వ్యవస్థీకరణపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయడానికి నిర్దిష్టమైన కాల పరిమితిని నిర్ణయించే ఒక తీర్మానాన్ని రేపు పార్టీ ఆమోదించడం జరుగుతుంది.

కాలపరిమితి ఎంతమేరకు అన్న విషయం ఇంకా నిర్ధారణ కాలేదు. అయితే అది నెలకంటె ఎక్కువ వుండదని భావిస్తున్నారు.

ప్రత్యేక పర్వతప్రాంత రాష్ట్రం లేకుండాచేసే, ఏ పరిష్కారమైనా తమకు సంతృప్తిని కలిగించబోదని పార్టీ నిర్ణయం గైకొనే అవకాశమున్నది.

రాకెట్ల దాడి నిరోధక చర్యలు

సంప్రతింపులకు రష్యాసుముఖత

మాస్కో, జూన్ 27— రాకెట్ల దాడి, రక్షణకు సంబంధించిన అంశాలను గురించి చర్చించడానికి రష్యా నేడు సుముఖతను వ్యక్తపరచింది.

రష్యా విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో నేడు సోవియెట్ పార్లమెంటులో రష్యా విదేశాంగ విధానం గురించి 90 నిమిషాలసేపు ప్రసంగిస్తూ, రాకెట్ల వ్యవస్థపై పరిమితి విధింపు విషయంలో అభిప్రాయాల అనుపరస్పరం తెలియజేసుకొనడానికి సంసిద్ధతను వ్యక్తపరచారు.

చైనా, రష్యా సంబంధాలు మరింతగా చెడ్డలనే అవకాశం వుందని ఆయన పేర్కొన్నారు. మావోవర్గం రష్యా ప్రతిపాదనలను త్రోసివుచ్చుతున్నదని ఆయన అన్నారు.

"మయూర కళామండలి" కార్యవర్గసంఘం ఎన్నిక

హైదరాబాద్, జూన్ 28— "మయూర కళామండలి"కి అడ్వొకేట్ జనరల్ శ్రీ టి.పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు జి. వేదాంతరావు, ఎ. చక్రపాణి, టి. పద్మనాభరెడ్డి, టి. ఎస్. వి. ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటరెడ్డి, కార్యదర్శులు కృష్ణారావు, శ్రీమతి వై. లక్ష్మి, శ్రీ కేశవ్. కోశాధికారి: శ్రీ డి. హనుమంతరావు, తదితర ఎనిమిదిమంది సభ్యులుగాఎన్నికైనారు.

నాగభూమిలో కొత్త రాజకీయ పక్షం

తటస్థ నాగనాయకుల సమావేశం నిర్ణయం

కోహిమా, జూన్ 27— నాగ భూమిలో వచ్చే ఏడాది జరగనున్న జనరల్ ఎన్నికలలో పోటీచేసే నిమిత్తం కొత్త రాజకీయ పక్షాన్ని ఏర్పాటు చేయడానికి విన్న దినపూర్‌లో జరిగిన తటస్థ నాగ నాయకుల సమావేశం నిర్ణయించింది.

శాంతియుత మార్గాలద్వారా నాగ సమస్యను పరిష్కరించడానికి కృషిజరగాలని కూడా ఈ సమావేశం అభిప్రాయపడింది.

న్యాయం, సమానత్వం ప్రాతిపదికపై తెగల మధ్య సమైక్యానికి కృషిచేయాలని వారు నిర్ణయించారు.

ఈ సమావేశానికి నాగభూమిలో వివిధ జాతులకు సంబంధించిన ప్రతినిధులు హాజరైనారు.

గత జనరల్ ఎన్నికలలో 18 స్థానాలకు పోటీ చేసి 12 స్థానాలు గెలుచుకొన్న నాగ భూమి డెమొక్రాటిక్ పార్టీ సభ్యులలో ఎక్కువ మంది ఈ సమావేశానికి హాజరైనారు.

జనరల్ ఎన్నికలు నాగ సమస్య రాజకీయ పరిష్కారానికి తోడ్పడగలవన్న అభిప్రాయాన్ని వీరు ఒక తీర్మానంలో వ్యక్తం చేశారు.

చైనాలో తీవ్ర సంఘర్షణలు

కాంటన్ వద్ద పెరల్ నదిలో వందలాది మృతదేహాలు

హాంకాంగ్, జూన్ 27 — కాంటన్ సమీపంలోని పెరల్ నదిలో వందలాది మృత దేహాలు తేలియాడుతున్నట్టు ఇక్కడకు వచ్చిన ప్రయాణీకుల ద్వారా తెలియవచ్చింది.

ఈ నెల 5—17 తేదీల మధ్య జరిగిన పెక్కు సంఘర్షణలలో కాంటన్‌లో 200 మంది మరణించారని ఒక ప్రయాణీకుడు పేర్కొన్నాడు.

వాంచిలో సంఘర్షణలలో వందలాది మరణించారు.

కాంటన్ సమీపంలో పెరల్ నదిలో వెయ్యి మృతదేహాలకు పైగా వున్నట్టు హాంకాంగ్ డైలీన్యూస్ ప్రకటించింది.

మధ్యప్రదేశ్‌లో పి. ఎస్. పి. వైఖరి

ప్రతిపక్షంగా వ్యవహరించాలని నిర్ణయం

బొంబాయి, జూన్ 27— మధ్యప్రదేశ్‌లోని ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు, ప్రతిపక్ష స్థానంలో వుండడానికి జాతీయ కార్యవర్గం నేడు అనుమతినిచ్చింది.

అయితే మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు తిరిగి అధికారానికి రావడానికి పి. ఎస్. పి. తోడ్పడదు.

దేశంలో 37 వేల మంది ఇంజనీర్ల నిరుద్యోగం

వారిలో అధిక సంఖ్యాకులు దక్షిణాది రాష్ట్రాలకు చెందినవారేనని సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 27—

ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో 37,500 మంది ఇంజనీర్లు నిరుద్యోగులుగా వున్నట్టు శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలికి చెందిన అధ్యయన బృందం జరిపిన సర్వేలో వెల్లడైనది.

దేశంలోని అన్ని ఇంజనీరింగ్ సంస్థల నుంచి ఈ వివరాలను సేకరించడం జరిగింది.

నిరుద్యోగులుగావున్న ఇంజనీర్లలో 7500 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు అని, తక్కిన 30 వేలమంది డిప్లొమా హోల్డర్లని తెలుస్తున్నది.

దేశంలోని ఇంజనీర్లలో ప్రబలుతున్న నిరుద్యోగ సమస్యను గురించి జరిగిన ఈ సర్వేలో సివిల్ ఇంజనీర్లకంటె మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లలో నిరుద్యోగ సమస్య అధికంగా వున్నట్టు వెల్లడైనది.

దక్షిణాది రాష్ట్రాలలో అధిక సంఖ్యలో ఇంజనీర్లు నిరుద్యోగులుగా వున్నారు.

1961వ సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగం నాలుగు నుంచి ఆరు శాతానికి, డిప్లొమా హోల్డర్లలో ఏడు నుంచి 18 శాతానికి హెచ్చింది.

గత అయిదు సంవత్సరాల కాలంలో, ప్రతి సంవత్సరం సగటున 9000 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు,11 వేల మంది డిప్లొమా హోల్డర్లకు ఉద్యోగాలు సమకూరుతున్నవి.

నిరుద్యోగులుగా వున్న ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో మూడవ వంతు డిప్లొమా హోల్డర్లలో అయిదవవంతు అభ్యర్థులు పస్ట్‌క్లాసులో ఉత్తీర్ణులైన వారు.

నిరుద్యోగులుగా వున్న ఇంజనీర్లలో అధిక సంఖ్యాకులు 25 సంవత్సరాల లోపు వయస్సులే.

త్రిశూల్ శిఖరారోహణ

గుజరాత్ బృందంచే

న్యూఢిల్లీ, జూన్27—గుజరాత్ పర్వతారోహక బృందం సభ్యులు మొన్న అతి చారంనాడు 23,360 అడుగుల ఎత్తుగల త్రిశూల్ శిఖరారోహణ జయప్రదంగా జరిపారు

కడచిన అదివారం మధ్యాహ్నం 2-30 గంటలకు నలుగురు సభ్యులు త్రిశూల్ శిఖరాన్ని అధిరోహించినట్టు బృందంనాయకుడు శ్రీ రాహుల్ ఛాకర్ నుంచి వర్తమానం వచ్చినది.

మరొక పర్యాయం శిఖరాన్ని అధిరోహించాలని బృందం ప్రయత్నిస్తున్నది.

పన్నుల ఎగవేతకు కఠిన శిక్షలు

ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్27—పన్నులు చెల్లించకుండా ఎగవేసేవారికి వారు ఎగవేసిన సొమ్ముకు రెట్టింపుమేరకు జరిమానా విధించడం జరగగలదని ఆర్థిక మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది.

అదాయం దాచిపెట్టకు. అదాయంపన్ను చట్టంక్రింద జరిమానా విధింపు ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

మతతత్వశక్తుల అణచివేతకు చర్యలు

జాతీయ సమైక్యతామండలి సిఫారసులను అమలుచేయాలని కేంద్రం నిర్ణయం

ఇందుకు సంబంధించిన కొన్ని బిల్లులను వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టడానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 27—

మతతత్వశక్తుల అణచివేతకు జాతీయ సమైక్యసాధన మండలి సూచించిన చట్ట సంబంధమైన చర్యలలో కొన్నింటికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

అందుకు సంబంధించిన న్యాయసంబంధమైన అంశాలను హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికి పరిశీలించినదని, వాటిని మంత్రివర్గం అనుమతి పొందిన పిదప జులై మూడవవారంలో ప్రారంభం కాబోవు పార్లమెంటు సమావేశంలో బిల్లులను ప్రవేశపెట్టడం జరగగలదని తెలుస్తున్నది.

కుల, మత, భాషా, లేదా వర్గ విభేదాలను పెంపొందించడానికిగాని లేదా ప్రోత్సహించడానికి గాని ప్రయత్నాలు చేస్తే అట్టి వారిని కఠినంగా శిక్షించడానికి వీలుగా భారతీయ శిక్షాస్మృతికి చెందిన 153 (ఎ) సెక్షన్‌ను సవరించాలని ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

ఒక పర్యాటకుడిలాంటి ప్రదేశంలో నేరం చేసివున్నట్టయితే, అట్టివాటికి బయట జరిగిన వాటికంటె కఠినంగా శిక్ష విధించడం జరుగుతుంది.

ఆందోళన కలిగించే పదంతులు, ప్రక

మాస్కోలో భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం

ప్రధాని కోసిగిన్‌తో చర్చలు

మాస్కో, జూన్ 28—లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గంవారు సోవియెట్ ప్రధాని కోసిగిన్‌ను కలుసుకొన్నారు.

ఈ సమావేశం మైత్రీపూర్వక, సుహృద్భావ వాతావరణంలో జరిగినదని తెలుస్తున్నది.

ప్రధాని కోసిగిన్‌ను శ్రీ సంజీవరెడ్డి కలుసుకొనడం ఇది రెండవసారి. మూడేళ్ళ క్రితం ఉక్కుశాఖమంత్రిగా మాస్కో వచ్చినప్పుడు మొదటిసారి శ్రీ సంజీవరెడ్డి ఆయనను కలుసుకొన్నారు.

సోవియెట్ యూనియన్‌లో పర్యటన ముగించుకొని భారత ప్రతినిధివర్గం నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు.

సోవియెట్ యూనియన్ వివిధ రంగాలలో జరిగిన గణనీయమైన అభివృద్ధి సాధించినట్టు తాము కనుగొన్నామని శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు.

అస్సాం వరదలలో 13 మంది మృతి

షిల్లాంగ్, జూన్ 28—అస్సాంవ్యాలీ జిల్లాలలో ఇటీవల వరదలలో మొత్తం 13 మంది మరణించారని, మరి కొంత మంది జాడతెలియడంలేదని నిన్న ఇక్కడకు అందిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

బ్రహ్మపుత్ర వరదలలో అనేక వందల పశువులు కొట్టుకొని పోయినట్టు వార్త అందాయి.

సిబ్సాగర్ జిల్లాలో అడవి ఏనుగులు కూడా వరదలలో కొట్టుకొనిపోయినట్టు అధికార కీత్యా ఎట్టి సమాచారం అందలేదు.

ఎగువ అస్సాంలో వర్షాలు ఇంకా కుండపోతగా కురుస్తున్నందువల్ల లఖింపూర్, సిబ్సాగర్ జిల్లాలలోని బ్రహ్మపుత్రానది, దాని ఉపనదులలో నీటిమట్టం తిరిగి హెచ్చుతున్నది.

రాకెట్ల పరిమితిపై అమెరికాతో చర్చలకు రష్యా సంసిద్ధత

—ఆంద్రే గ్రోమికో ప్రకటన

మాస్కో, జూన్ 28—

రాకెట్ల తయారీని పరిమితం చేసే విషయమై అమెరికాతో చర్చలు ప్రారంభించడానికి సోవియెట్ యూనియన్ సిద్ధంగా వున్నట్టు విదేశాంగ మంత్రి ఆంద్రే గ్రోమికో నిన్న ఇక్కడ చెప్పారు.

సుప్రీం సోవియెట్‌లో గ్రోమికో చేసిన ప్రకటన అమెరికా చేసిన ప్రతిపాదనల పట్ల ఇంతకు ముందు ప్రకటించిన వైఖరికి భిన్నంగా వున్నది.

గ్రోమికో తన 90 నిమిషాల ప్రసంగంలో వియత్నాం, అణ్వస్త్రాల నిషేధం, చైనా, అమెరికాలతో రష్యా సంబంధాలను గురించి ప్రస్తావించారు.

అమెరికాతో సోవియెట్ సంబంధాలు సంతృప్తికరంగా పెంపొందకపోవడానికి కారణాలు ఏమీ లేవని ఆయనే అన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి, అణ్వస్త్ర నిషేధానికి పరిష్కారం కనుగొనాలని సోవియెట్ యూనియన్ అభిలషిస్తున్నట్టు గ్రోమికో చెప్పారు.

కీలక అస్త్రాలను పరస్పరం తగ్గించుకొనే విషయాన్ని గురించి కూడా పరిశీలించవలసివున్నదని, ఈ విషయమై చర్చలకు తాము సిద్ధంగా వున్నామని సోవియెట్ విదేశాంగ మంత్రి వెల్లడించారు.

అమెరికాతో ఏయే అంశాలపై చర్చలు జరిపేదీ ఆయన చెప్పలేదు. కాని అమెరికా ముందు చేసిన ప్రతిపాదనలను సోవియెట్ యూనియన్ తిరస్కరించడానికి ప్రధాన కారణం రాకెట్ల విధ్వంసక రాకెట్ల తయారీ తన రక్షణ వ్యూహంలో ప్రధానమైనదిగా రష్యా వరిగణించడమేనని ఆయన అన్నారు.

యూరప్‌లో సేనల తగ్గింపు విషయమై గత మంగళవారంనాడు నాటో రాజ్యాలు వార్సా రాజ్యాలకు చేసిన సూచనను గురించి గ్రోమికో తన ప్రసంగంలో ప్రస్తావించలేదు.

అణ్వస్త్రాల వినియోగాన్ని నిషేధించడానికి ఉద్దేశించి జరిగే అంతర్జాతీయ పథకాలో పాల్గొనవలసిందిగా పశ్చిమ రాజ్యాలను ఆయన కోరాడు.

గ్రోమికో నివేదికను చర్చించిన తర్వాత రష్యా విదేశాంగ విధానాన్ని సుప్రీం సోవియెట్ ఆమోదించింది.

శాంతి సాధనలో అలీన దేశాల పాత్ర

శాంతి కోసం జరుగుతున్న కృషిలో అలీన దేశాలు సోవియెట్ యూనియన్‌కు మిత్ర దేశాలని విదేశాంగ మంత్రి ఆంద్రే గ్రోమికో వర్ణించారు.

విదేశాంగ విధానంపై ఒక ప్రకటన చేస్తూ, అలీన దేశాలతో సంబంధాలను మెరుగుపరచుకొనడానికి సోవియెట్ యూనియన్ కృషిచేయగలదని, జాతీయ విమోచన ఉద్యమాలను బలపరచగలదని ఆయన స్పష్టంచేశారు.

పీకింగ్‌తో సంబంధాలు

మాస్కో, పీకింగ్‌ల మధ్య సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ గ్రోమికో ఇలా అన్నారు:

"వాణిజ్యం విషయంలో కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలను పీకింగ్‌కు మాస్కో చేసింది. పరిహద్దులలో నదులను నౌకా వాణిజ్యానికి సమష్టిగా ఉపయోగించాలని కూడా సూచించాము. అయితే ఈ ప్రతిపాదనలను పీకింగ్ పట్టించుకొనలేదు.

"రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత అధ్వాన్నమయ్యేటట్టుగా మావో సేటుంగ్ ముఠా వ్యవహరిస్తున్నది. సోవియెట్ యూనియన్‌పట్ల విద్రోహ వైఖరిని కొనసాగిస్తున్నది.

"సోవియెట్, చైనాల మధ్య వాణిజ్యం 1959 నుంచి ఇప్పటికి నూటికి 95 వంతుల మేరకు పడిపోయింది. ప్రస్తుతం రెండు దేశాలమధ్య వాణిజ్యంలేనట్టే. సాంస్కృతిక సంబంధాలు నిలిచిపోయినవి. ఈ పరిస్థితికి పీకింగ్ అధికారులే బాధ్యులు."

అమెరికా హర్షం

వాషింగ్టన్, జూన్ 28— అణ్వస్త్రాలను నిషేధించాలని సోవియట్ విదేశాంగ మంత్రి ఆంద్రే గ్రోమిక్ చేసిన సూచనపట్ల అమెరికా హర్షం వెలిబుచ్చింది.

ఈ సమస్యనుగురించి క్షుణ్ణంగా పరిశీలించడానికి అమెరికా సిద్ధంగా వున్నట్టు విదేశాంగశాఖ ప్రతినిధి మెల్లోస్కీ చెప్పారు.

అమెరికా - రష్యా చర్చలు రహస్యంగా జరగగలవట

జినీవా, జూన్ 28 — రాకెట్ల తయారీని నిలిపివేసే విషయాన్ని గురించి అమెరికా, సోవియెట్ యూనియన్‌లు రహస్యంగా చర్చలు జరపగలవని నిరాయుధీకరణ ఉద్యోగులు చెప్పారు.

జులై 16వ తేదీన 17 రాజ్యాల నిరాయుధీకరణ సభ చర్చలు ప్రారంభించినప్పుడే ఈ చర్చలు కూడా జరగగలవని వారు తెలియజేశారు.

చిత్రాల నిడివిలో ఇండియాకు ద్వితీయ స్థానం

న్యూఢిల్లీ, జూన్ 28— 1966 సంవత్సరంలో నిడివిపాటి చలనచిత్రాలను నిర్మించడంలో భారత దేశానికి ద్వితీయ స్థానం లభించింది.

మొదటి స్థానం సంపాదించిన జపాన్ ఆ సంవత్సరంలో 719 చిత్రాలను నిర్మాణం చేస్తే, భారతదేశం 316 చిత్రాలను నిర్మాణం చేసింది.

వీటి తరువాత స్థానాలు హాంకాంగ్, స్పెయిన్, సోవియెట్ యూనియన్, అమెరికాలకు వరుసగా వచ్చాయి.

కాని చిత్రాలను చూచేవారి సంఖ్యలో భారతదేశంకు నాల్గవ స్థానం వచ్చింది. ప్రథమ స్థానం సోవియెట్ యూనియన్‌కు, ద్వితీయ స్థానం చైనాకు, మూడవ స్థానం అమెరికాకు వచ్చింది.

ఐక్యరాజ్యసమితి తాజాగా ప్రచురించిన స్టాటిస్టికల్ ఇయర్ బుక్‌లో ఈ సమాచారం తెలియజేయబడింది.

టిక్కెట్ లేని ప్రయాణీకులు

పశ్చిమ రైల్వేలో 8 వందలకు పైగా పట్టివేత

బొంబాయి, జూన్ 28—పశ్చిమ రైల్వేకు చెందిన అధికారులు నిన్న ఖార్‌రోడ్ స్టేషన్‌లో హఠాత్తుగా ప్రయాణీకులను తనిఖీ చేయడం ద్వారా 543 మంది టిక్కెట్‌లేని ప్రయాణీకులను పట్టుకున్నారు.

అక్కడికక్కడే జరిమానా రూపంగా అరు వందల రూపాయలు వసూలుచేశారు. సదరునిమిది మందికి శిక్ష విధించారు.

సూరత్ సమీపంలోని నవసారిస్టేషన్‌లో గత శనివారంనాడు దాడిచేయగా 350 మంది టిక్కెట్ లేని ప్రయాణీకులను పట్టుకొని రెండువేల రూపాయలు జరిమానా క్రింద వసూలుచేయబడింది.

పాకిస్తాన్ ఆక్రమణలో కాశ్మీరీల కడగండ్లు

మన ప్రాంతానికి రావాలని వారు తహతహపడుతున్నట్టు ముఖ్యమంత్రి సాదిక్ వివరణ

శ్రీనగర్, జూన్ 28—

పాక్ ఆక్రమిత కాశ్మీర్ నాయకులు, యుద్ధ విరమణ రేఖకు మనవైపున, స్థిరనివాసం ఏర్పాటు చేసుకొనడానికి తమకు తగు ఏర్పాట్లు చేయాలని కోరుతూ దాదాపు ప్రతి నెలా తనకు ఉత్తరాలు వ్రాస్తున్నారని జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ వివరించారు.

ఇక్కడకు 37 మైళ్ళ దూరంలో గల శ్రీ గుప్కార్‌లో ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ సాదిక్ ఈ విధంగా లేఖలు వ్రాసేవారిలో కొందరు ఇదివరకు కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరాలని పెద్ద ప్రచారం చేసిన వారుకూడా వున్నారని అన్నారు.

ఆ నాయకుల భ్రమ తొలగిపోవడమే గాక ప్రస్తుతం వారు పాక్ ఆక్రమిత ప్రాంతంలో తమ దుర్భర జీవిత పరిస్థితుల నుంచి బయటపడాలనికూడ కోరుకొంటున్నారని ఆయన చెప్పారు.

1964లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లా పర్యటన తర్వాత, పాక్ ప్రభుత్వం "అజాద్ కాశ్మీర్" అధ్యక్షుడు శ్రీ ఖుర్షీద్‌ను అరెస్టు చేసినదని శ్రీ సాదిక్ చెప్పారు.

పాకిస్తాన్‌లో కాశ్మీరీలకు భవిష్యత్తులో భద్రత లేదని శ్రీ ఖుర్షీద్ అన్నందువల్లనే ఈ అరెస్టు జరిగినట్టు తెలియజేశారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్న తన స్థానంలో వున్న వ్యక్తి దశ ఇలావుంటే, సాధారణ పౌరుల భవిష్యత్తు ఎలా వుంటుందో వేచిచూడాలని ఆయన అన్నారు.

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ పట్ల పాకిస్తాన్ పాలకులు వ్యవహరించిన తీరు నుంచి గుణపాఠం నేర్చుకొన వలసిందిగా శ్రీ సాదిక్ షేక్ అబ్దుల్లాకు విజ్ఞప్తి చేశారు.

షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్‌బేగ్‌లే కాదు ప్రపంచంలో ఏ శక్తి ఇండియానుంచిరాష్ట్రాలను వేరుచేయలేదని శ్రీ సాదిక్ వక్కాణించారు.

గెరిల్లా ఆయుధాల గిడ్డంగిపై సైగాన్ సేనల మెరపుదాడి

పెద్ద ఎత్తున రాకెట్లుస్వాధీనం చేసుకున్నట్టు అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటన

సైగాన్, జూన్ 28—

సైగాన్‌పై గెరిల్లాలు తిరిగి దాడిచేసే ప్రమాదం కలదని భావించి, దక్షిణ వియత్నాం, దాని మిత్ర రాజ్యాల సైనికులు సైగాన్ సమీపంలో మెరపుదాడి చేసి గెరిల్లాలు దాచిన రాకెట్ల గిడ్డంగిని స్వాధీనం చేసుకొన్నారు.

దక్షిణ వియత్నాం పదాతిదళం సైగాన్‌కు వాయవ్య దిశగా ఒక మైలు విస్తీర్ణంలో 417 రాకెట్లను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ గిడ్డంగి సైగాన్ నగరానికి 13 మైళ్ల దూరంలో వున్నది.

ఖీసాన్ శిబిరం నుంచి మెరైన్స్ ఉపసంహరణ

ఖీసాన్ శిబిరంనుంచి అమెరికన్ మెరైన్స్ ఉపసంహరించుకొంటున్నారు.

ఖీసాన్ శిబిరంలోని సాయుధ దళాలు ఆ ప్రాంతంలోనే వేరొక చోటికి వెళ్ళగలవని, అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ విషయాన్ని ఇప్పటి వరకు రహస్యంగా వుంచామని అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఉత్తర వియత్నాం సైనిక వ్యూహంలో హార్పు దృష్ట్యా ఈ శిబిరాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించినట్టు అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఉత్తర వియత్నాం సైనికుల సంఖ్యను గణనీయంగా పెంచినదృష్ట్యా చుట్టుప్రక్కల నుంచి ఒకేసారి దాడిచేయడానికి అవకాశం కలదని అనుకుంటున్నారు.

హంఫ్రీ ప్రతిపాదనకు హానోయ్ తిరస్కృతి

హాంకాంగ్, జూన్ 28—వియత్నాంలో యుద్ధవిరమణకు అమెరికా వైస్-ప్రెసిడెంట్ హంఫ్రీ చేసిన ప్రతిపాదనను హానోయి రేడియో నిన్న రాత్రి తిరస్కరించింది.

అమెరికా దురాక్రమణ ఎత్తుగడను కప్పిపుచ్చుకొనడానికి ఇది మరొక ఎత్తుగడ అని హానోయి రేడియో విమర్శించింది.

అణ్వస్త్ర రహిత రాజ్యాల సమావేశం

ఇండియా హాజరు కాగలదట

న్యూఢిల్లీ, జూన్ 28— సమితి ఆధ్వర్యాన జెనీవాలో ఆగస్టు 28 వ తేదీ నుంచి జరగనున్న అణ్వస్త్ర రహిత దేశాల సమావేశానికి ఇండియా హాజరు కాగలదని అధికార ప్రతినిధి చెప్పారు.

ఈ సమావేశాన్ని గురించి సమితి ప్రధాన కార్యదర్శి ఉతాంట్ నుంచి తమకు లేఖ అందినదని ఆయన చెప్పారు.

హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్
(భారత ప్రభుత్వం చేపట్టిన సంస్థ)

షిప్‌యార్డ్‌లో నవ స్టేషన్ భవనాన్ని నిర్మించడానికిగాను సీలువేసిన టెండర్లు ఒకటి ఆగస్ట్ 1968 వరకు హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, గాంధి గ్రామ్, విశాఖపట్టణంలో వారికే కోరబడుచున్నవి. ఎర్నెస్టు సొమ్ము 4000/- రూపాయలుగా కట్టాలి. టెండరు ఫారాలు జులై ఒకటి 1968 నుండి 30 జులై 68 వరకు లభ్యమవుతాయి. ఒక్కొక్కదాని ధర 40 రూపాయలు. ఇతర వివరాలకు జూన్ 26, 1968 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

davp 761 (10)68

పమిడిముక్కల గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. No. 102/68 తేది 25-6-68.

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా పమిడిముక్కల గ్రామ పంచాయితీ ఏరియాలో యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు యీ పంచాయితీ కార్యనిర్వహణాధికారిచే గాని, వారిచే అధికారము పొందినవారిచే గాని సీల్డు టెండర్లు ది. 10-7-68 సాయంత్రం 4 గంటలకు తీసికొనబడి, అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. వివరములు ఆఫీసు పనివేళలో తెలిసికొనవచ్చును.

క్ర. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్ మొత్తం
		రు. పై.	రు. పై.
1.	పమిడిముక్కల కందుకూరివారి బజారు మరమ్మతు	1,000-00	50-00
2.	దేవాలయం ముందు బజారు మరమ్మతు	750-00	38-00
3.	దేవాలయం వెనుక బజారు మరమ్మతు	350-00	18-00
4.	గుత్తికొండవారి బజారు మరమ్మతు	800-00	40-00
5.	వీరంకి లాలోపాడ్డు డెవలెప్ చేయుట	3,700-00	185-00
6.	పైడికొండలపాలెంలో పాడ్డు ఏర్పాటు చేయుట	1,250-00	63-00
7.	హెల్తు సెంటరువద్ద 2" బోరింగ్ పంపు వేయుట	1,500-00	78-00

(సం) కె. శేషరామిరెడ్డి,
కార్యనిర్వహణాధికారి.

వర్గీకృత ప్రకటనలు

పోయినది

24-6-68 వ తేదీన రాత్రి చార్మాపురం దగ్గర రైలులో 23013. F. నెంబరు గల S.L.C రిజిస్టర్ 3178 నెంబరు టి.సి.తో సహా పోయినది. దానిని మాట చేర్చిన వారికి రు. 50 లు బహుమతి ఇవ్వబడును.

సి. రాజశేఖరరెడ్డి,
M.H. స్కూలు, నూనెపల్లి,
నంద్యాల (K.S)

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ ఇన్సూరెన్స్ చట్టం 1956 క్రింద స్థాపించబడినది.)
మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు.

శ్రీ కుమ్మరి శేషావతారం జీవితంపై జారీచేసిన పాలసీ నెం. 12861879 నంబరుగల పాలసీ పోయినట్లు నోటీసు ఇవ్వడమైనది. ఈ తేదీ లగాయతు నెలరోజులలోగా ఎట్టి అభ్యంతరము మాకు చేరనిచో డూప్లికేటు పాలసీ ఇవ్వబడును.

(సం) ఎం. రామారావు,
తేది: 29-6-68 డివిజనల్ మేనేజరు.

ప్రకటన

1965 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టములోని సెక్షన్ 83 లో చదవబడిన సెక్షన్ 81 ననుసరించి మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్‌వారు 25-6-68వ తేదీన 41 నంబరుగల తీర్మానములో ఈ దిగువ నుదహరించబడిన విధముగా ఆస్తి పన్ను విధించుటకుగాను రెటబుల్ వ్యాల్యూపైన హద్దుచేసి ఒకటవ తేదీ జులై 1968 (1-7-1968) నుంచి అమలుపరచుటకుగాను తీర్మానించనైనది.

కావున సదరు చట్టము సెక్షన్ 84 క్రింద యీపన్నంది ప్రజలకు తెలియజేయుటకొరకు ప్రకటించబడినది. ఈ ప్రకటన ప్రకటించబడిన తేదీనుంచి (30) రోజుల లోపల ఏమైన లక్షేపణలు లేక సలహాలు వున్నచోడల సెక్రటరీ మంచిర్యాల మున్సిపాలిటీగారికి అందజేయబడలయును. గడువు తరువాత చేసిన లక్షేపణలు స్వీకరించబడవు.

ప్రస్తుతమున్న రేటు 12½%.
అస్తిపన్ను : హద్దు చేయుటకుగాను నిర్ణయించబడిన రేటు 15%.

కె. బ్రదినారాయణ,
సెక్రటరీ, మంచిర్యాల మున్సిపాలిటీ.

పువ్వూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. నెం. 284/67. తే. 21-6-68.

కృష్ణాజిల్లా పువ్వూరు గ్రామ పంచాయితీ తాలూకు యీ దిగువ చూపిన పనులు సీలువేసిన టెండర్లు ది. 9-7-1968 తేదీ మంగళవారం సాయంత్రము 4-00 గంటల వరకు యీ క్రింది నంతకము చేసినవారిచే గాని, వారిపక్ష అర్హత పొందినవారిచే గాని పువ్వూరు పంచాయితీ రిజిష్టరు కంట్రాక్టర్ల నుంచి తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్ష తెరువబడును. ప్రతి పనికి 5% డిపాజిట్టు అదే రోజు సాయంత్రము 8-00 గంటల లోగా చేయవలెను. టెండరు ఫారం, టెండరు షరతులు, ఎస్టిమేటు వివరములు ఆఫీసు పనివేళ కాలములో తెలుసుకొనవలెను. సదరు పనులు పడ్డు అర్డరు యిచ్చిన రెండు నెలల లోపల పూర్తి చేయవలెను.

క్ర. నెం.	పని వివరములు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
		రు.	రు.
1.	శివాలయంనుండి హైస్కూలువరకుగల రోడ్డుకు రిటైనింగు వాల్సు కట్టి రోడ్డు వేయుట	6,400/-	320/-
2.	ఓపిడి హెడ్‌ట్యాంకు రోడ్డు రిటైనింగు వాల్సు కట్టి మెటల్ వేయుట	8,500/-	425/-
3.	అంతర్వేదివారి రోడ్డు రిటైనింగు వాల్సు కట్టి రోడ్డువేయుట	9,800/-	490/-
4.	పశువుల హాస్పటల్ రోడ్డును రిటైనింగు వాల్సు కట్టి రోడ్డు వేయుట	7,200/-	360/-
5.	రెండు పసీదులమధ్య రోడ్డును రిటైనింగు వాల్సుకట్టి రోడ్డు వేయుట	6,500/-	325/-
6.	అదిరాజు నరశింహ్మారావుగారి యింటినుండి పుల్లేరు చరువు రిటైనింగు వాల్సు కట్టుట	9,000/-	450/-
7.	పశ్చిమద్రామాలయ రోడ్డును రిటైనింగు వాల్సు కట్టి రోడ్డు వేయుట	7,000/-	350/-
8.	M. వీరాస్వామి రోడ్డును రిటైనింగు వాల్సు కట్టి రోడ్డు వేయుట	9,000/-	450/-
9.	మున్సిప్సు గోదాములదిబ్బ బజారు రిటైనింగు వాల్సు కట్టి రోడ్డు వేయుట	4,800/-	240/-
10.	A. G. T. రోడ్డు చివర రోడ్డు పూరంచేయుట	800/-	40/-
11.	100 అడుగుల క్రొత్త చేపు, మీటర్సు & అడుగులు చూపు బదినవి సప్లయిచేయుట.		

(సం) కొత్త జయదేవవర్మ,
మున్సిపాలిటీ ఆఫీసరు.

తలనొప్పా?

పోగొట్టుటకు ఒకే ఒక సారిడన్ 'రోష్' చాలును

అది మిమ్మలిని నవోత్సాహముతో వుంచుతుంది!

VR/7044

అదే సారిడన్ యొక్క ప్రత్యేకత

నొప్పికి మీరు వేసుకోవలసినది సారిడన్. నొప్పిని త్వరలో పోగొట్టుటకు సారిడన్ వలె యితర మార్గాలు వుండవచ్చు. కాని నొప్పితోపాటు కలిగే నరముల ఒత్తిడిని కూడ పోగొట్టి హాయి నవోత్సాహములను కలిగించుటకై ఒక ప్రత్యేక ఫార్ములా ప్రకారము తయారు చేయబడినది ఒక్క సారిడన్ మాత్రమే. అందువలన ఒకే ఒక సారిడన్‌తో నొప్పి మటుమాయమై, మీరు సరిగ్గా ఆలోచించగలుగుతారు... మీకు పనియందు ఆసక్తి కలుగుతుంది. మీరు మళ్ళీ చిరునవ్వుతో వుండగలుగుతారు! అంతేకాదు, సారిడన్ యిచ్చే నివారణ స్థిరమైనది. సారిడన్‌ను ఎల్లప్పుడు మీ దగ్గర సిద్ధంగా వుంచుకోండి!

సారిడన్ వేసుకోండి

పంటినొప్పి, ఒంటినొప్పి, జలుబునొప్పి, వీటికి కూడ సారిడన్ దివ్యమైనది. పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల వరకు మాత్రమే చాలును.

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

నానాటికి పెరుగుతున్న సిగరెట్ల వాడకం

న్యూఢిల్లీ, జూన్ 28—1966లో ప్రపంచంలో ఉత్పత్తిఅయినసిగరెట్లమొత్తం 23820 వేల లక్షలు కాగా, దాదాపు అవి అన్ని కాల్చబడుతున్నట్టు అంచనా. 1963 లో ఉత్పత్తి అయిన సిగరెట్లు 21190 వేల లక్షలు, 1965 లో ఉత్పత్తి చేసిన మొత్తం 23220 వేల లక్షలు.

ప్రపంచ సమితి విడుదల చేసిన 1967 వ సంవత్సరం గణాంక వార్షిక వివేదికలో ఈ వివరాలను వెల్లడించారు.

1966 మధ్యకాలంలో ప్రపంచజనాభా 33530 లక్షలు అని అంచనా. అంటే సగటున ఒక్కొక్కరు కాల్చుతున్న సిగరెట్లు సంవత్సరానికి 700 లకు పైగా వున్నవి.

1966 లో అమెరికా అన్ని దేశాల కంటె ఎక్కువ సిగరెట్లను ఉత్పత్తి చేసింది. 5630 వేల ఉన్నుల సిగరెట్లు అనగా మొత్తం ప్రపంచం ఉత్పత్తిలో 23 శాతం అమెరికాలో ఉత్పత్తి అయినవి, తరువాత స్థానం రష్యా, జపాన్, బ్రిటన్, పశ్చిమ జర్మనీలది.

నాటి లేనిదే ఈ నంబర్ టెన్ ఎడ్వర్టయిజ్‌మెంట్

గొప్పలే చెప్పుకుంటున్నాం. ప్రతి నంబర్ టెన్ సిగరెట్ లేనిదే. ప్రతి ఎడ్వర్టయిజ్‌మెంటూ 100కి 100పాళ్లూ యీ బ్రాండు ప్రతిబింబమే . . . దేశంలో అందరికీ ఎంతో ప్రియమైన ఒకానొక సిగరెట్‌కు సూపర్ పేర్పుమన్.

నేడే అనుదినం!
ఈ ఎడ్వర్టయిజ్‌మెంటు చదివి మరి నిర్ణయించండి.
"నేను ఏదైనా ఒక్క మారే ప్రయత్నిస్తా."
ఓ ప్యాకెట్ నంబర్ టెన్ కొనండి.
హాయిగా కాలు మీద కాలేసుకొని మరి కాల్చండి . . . ప్రపంచంలో మనందరికీ అత్యంత ప్రియమైన సిగరెట్ నంబర్ టెన్నే
మీరు కోరేదని మేము రుజువు పర్చేందుకు మంచి అవకాశం ఇవ్వండి "గాలిలో దీపం పెట్టి చేదుకా సేకే భారం" అని అనం.
కాదండీ. మా సర్వస్వం దానికే భారవోస్తున్నాం.

- భారత దేశంలో పొగాకు సమృద్ధిగా వుండే ప్రదేశాలకు మేము ఏటేటా వెళ్లి బ్లెండుకు తగిన నాణ్యమైన వర్జీనియా పొగాకును ఏర్చి మరీ కొంటాం.
- అంతే కాదు. ఈ పొగాకు బాగా పరిపక్వమయ్యేలా మన శీతోష్ణపు గోడౌన్లలో నెలల కొద్దీ వుంచుతాం.
- పొగాకు నెరిగిన మా మేధావులు స్వయంగా దగ్గరుండి మరీ యీ బ్లెండింగ్ చేయిస్తారు.
- మేము సిగరెట్ తయారు చేసే, ప్యాక్ చేసే సమశీతోష్ణ ప్రదేశంలో నిల్వచేస్తాం.

మా పక్ కండిషన్డ్ ఫ్యాక్టరీ నుండి వెలువడే నంబర్ టెన్ సిగరెట్ పూలు, రుచి అద్భుతంగా వుంటుంది.

- **కాల్చి చూడండి.** అంతకంటె మేము మీకు చెప్పగలం...



సేవర్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

అనావృష్టి ప్రాంతాలలో సహాయక కార్యక్రమాలు

—నల్లజర్ల సమితిలో కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జూన్ 28—పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల పంచాయతీ సమితిలో అనావృష్టికి గురయిన ప్రాంతాలను జిల్లాకలెక్టరు శ్రీ కె.సుబ్రహ్మణ్యం, ఏలూరు ఆర్. డి. ఓ. శ్రీ సి హెచ్. వెంకటపతి రాజు, సమితి అధికార్లు, సిబ్బంది పరిశీలించారు.

శింగరాజుపాలెం, పందిరెడ్డిగూడెం, వీరంపాలెం, పట్టెంపాలెం, కడియద్ద, ఉండిగర్ర, గ్రామాలలోని మైనరు ఇరిగేషన్ చెరువులలో బోరింగులను వేసే పని శీఘ్రగతిని సాగుతున్నది. పట్టెంపాలెం, శింగరాజుపాలెం గ్రామాలలో వేసిన బోరింగులలో నీరు పడినది.

కొత్తగూడెం, ప్రకాశరావుపాలెం, బంగారుగూడెం గ్రామాల చెరువులలోకి నీటిని తోడించడానికి వ్యవసాయ శాఖవారి ట్రాక్టర్లు ఉపయోగపడుతున్నాయి.

జగన్నాథపేట, కృష్ణాపురం, పుల్లాయగూడెం, గొల్లగూడెం, మెట్టుప్పరగూడెం గ్రామాలలో ఆయిల్ ఇంజన్ల ద్వారా ఎలెక్ట్రిక్ మోటార్ల ద్వారా నీటిని చెరువులలోకి తోడుతున్నారు.

ప్రకాశరావుపాలెం మంచినీటి చెరువును బాగా లోతుచేసే నిమిత్తం బుల్‌డోజరు ద్వారా మట్టిని తీస్తున్నారు.

నూతులు, గొట్టపు బావులలోని నీటిని ఎరీక్షించడానికి వ్యవసాయశాఖవారి "ఎయిర్ కంప్రెషరు"ను ఉపయోగిస్తున్నారు.

ఈ ప్రాంతం ప్రజలకువసులనుకల్పించే నిమిత్తం కొన్ని రోడ్డు పనులను మంజూరు చేయవలసిందిగా జిల్లా పరిషత్తు వారిని కోరారు.

ఈ కార్యక్రమాల నిర్వహణలో నల్లజర్ల పంచాయతీ సమితి నిమ్నంది. సమితి అధ్యక్షులు, శాసనసభ్యులు నిర్విరామమైన కృషి జరుపుతున్నారు.

పరువు నష్టం దావా త్రోసివేత

కాళహస్తిలో తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, జూన్ 28— తాలూకా ఉద్యోగుల సహకార సంఘం కార్యదర్శి శ్రీ కె. దొరస్వామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు శ్రీ ఎస్.మార్కండేయులు, శ్రీ డబ్ల్యు. వి. కృష్ణమూర్తిపై స్థానిక జిల్లా మున్సిఫ్ మేజస్ట్రేటు కోర్టులో దాఖలు చేసిన పరువు నష్టం దావాను మేజస్ట్రేటు శ్రీ టి. వి. వీరరాఘవులు విచారించి, దావా రుజువు కాలేదని,ముద్దాయిలమీద నేరంలేదని ప్రాథమిక విచారణలోనే కేసును త్రోసిపుచ్చారు.

ముద్దాయిలు, వి టి ష న్ దారు స్టోర్సు ద్రవ్యం, షేర్ నిధి, ప్రవేశ రుసుం దుర్వినియోగం చేసినట్టు ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన చేస్తున్నట్టు వ్రాసిన లేఖ కార్యదర్శికి పంపుతూ ఆ నకలును తిరుపతి డిప్యూటీ రిజిస్ట్రారుకు పంపారు.

ఆ విధంగా అక్రమ ఆరోపణలు చేయడంతో తమ పరువుకు లోపమైనట్టు ఫిర్యాది శ్రీ దొరస్వామిరెడ్డి దావా దాఖలు చేశారు.

విచారణలో, దావాకు సరయిన సాక్ష్యాధారాలు కనబడలేదని ముద్దాయిలమీద నేరం ఋజువు కాలేదని కేసును బి. పి. సి. 253 (1) కింద డిస్చార్జి చేశారు.

ముద్దాయిల తరపున శ్రీ వి. సి. రాఘవ రెడ్డి, శ్రీ పి. ధర్మారావు వాదించగా,ఫిర్యాది తరపున శ్రీ పి. భద్రారెడ్డి, శ్రీ టి. చెంచు రెడ్డి హాజరయారు

గంగినేనిలో శ్రీ కోపూరు వీరయ్య కాలధర్మం

గంగినేని. జూన్ 28—కృష్ణాజిల్లా గంగినేని గ్రామప్రముఖులు శ్రీ కోపూరు వీరయ్య 22 వ తేదీన కాలధర్మం చెందారు ఆయనకు ముగ్గురు కుమారులు వున్నారు.

శ్రీ చెన్నుభొట్ల రామమూర్తి జన్మదినోత్సవం

భీమవరంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జూన్ 28 — అవర్ల ప్రవచనోపాధ్యాయునిగా పని చేసి. "ఆంధ్ర అర్హాల్డు"గా పేరు సంపాదించి, చాలకాలం సెనేటు మెంబరుగా, ఎకడిమిక్ సభ్యులుగా పుండి, విద్యా రంగంలో గణుతికెక్కిన శ్రీ చెన్నుభొట్ల రామమూర్తి 88 వ జన్మదినోత్సవం స్థానిక వర్తకసంఘ భవనంలో జిల్లా మున్సిఫ్ శ్రీ జె. పి. ప్రసాద్ అధ్యక్షతన మొన్న జరిగినది.

ఆహ్వానసంఘం తరపున స్థానిక డి.ఎన్. ఆర్. కళాశాలలోని ఇంగ్లీషు అధ్యాపకులు శ్రీ కె. ఎస్. రామ స్వాగతం పలికారు.

స్వామి చైతన్యానంద శ్రీ భానుమూర్తి గారి గణాలను, ముఖ్యంగా ఆయన ప్రకృతి చికిత్సా సేవలను ప్రశంసించారు.

ఈ సందర్భంగా శ్రీ రామ రచించిన "సీన్సు ప్రమ్ మోడరన్ లైఫ్" పుస్తకాన్ని శ్రీ భానుమూర్తికి అంకితమిచ్చారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి, శ్రీ కె. గోపాలరావు తదితర ప్రముఖులు ఎంపిన సందేశాలను సభలో చదివారు.

సూపెనీరును కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. అర్కసోమయాజి ఆవిష్కరించారు.

శ్రీ భానుమూర్తి సమకాలికులు సర్వశ్రీ ఆలూరి రామకృష్ణారావు, పోతూరి జోగయ్య, గుళ్ళపల్లి ఆంజనేయులు ఘనపాఠి, దోనేపూడి విశ్వనాథశాస్త్రి, ప్రకృతి శర్మ శ్రీ భానుమూర్తిని ప్రశంసించారు. శ్రీ భానుమూర్తి తగురీతిన సమాధానం చెప్పారు.

రైతు నగరంలో 17 ఇళ్ళు దగ్ధం

12 గడ్డి వాములు కూడా పరశురామప్రీతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, జూన్ 28 — ఇక్కడకు అయిదు మైళ్ళ దూరానిగల రైతునగరంలో 24 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించి 17 ఇండ్లు పరశురామప్రీతి అయినాయి. 12 గడ్డి వాములు కూడా దగ్ధమయిపోయాయి.

మొత్తం 16 వేల ఆరు వందల రూపాయల మేరకు ఆస్తి నష్టమయినట్టు అంచనా వేశారు.

స్థానిక అగ్నిమాపక దళంవారు స్టేషన్ ఆఫీసరు శ్రీ ఇ. ఎం. రంగస్వామి ఆధ్వర్యాన వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు.

రైతు నగరం గుంటూరు జిల్లా ప్రజలకాలనీ.

పెద్దాపురంలో 13 ఇళ్ళు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జూన్ 28— మొన్న తెల్లవారుఝామున ఇక్కడి మంగళవారపు పేటలో అగ్నిప్రమాదం సంభవించి 11 తాటాకు ఇళ్ళు, రెండు పెంకుటిళ్ళు కప్పులు, గడ్డిమేటు కాలిపోయాయి.

26 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు.

సుమారు 15 వేల రూపాయల మేరకు ఆస్తి బుగ్గిపాలు అయినట్టు అంచనా వేశారు.

అగ్ని ప్రమాదం వార్త అందగానే ఫైర్ ఆఫీసరు శ్రీ మహమ్మద్ హుస్సేన్ తమ సిబ్బందితో హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్ళి విముఠీత గాలితో వున్నా, మంటలను అదుపులోకి తెచ్చారు.

మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ ముప్పన రామారావు, వైస్-చైర్మన్ శ్రీ చల్లా రామారావు, తహశీల్దారు శ్రీ వై. ఎస్. వెంకటేశ్వరరావారి అగ్ని బాధితులను పరామర్శించి, పునరావాస సౌకర్యాల కోసం కృషి చేస్తున్నారు.

తెనాలిలో అగ్ని బాధితులకు సేవా సంస్థల సహాయం

తెనాలి, జూన్ 28— ఇక్కడి గంగానమ్మ పేటలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి నష్టపడిపోయినవారికి 24 వ తేదీన స్థానిక లయన్స్‌క్లబ్బు, రెడ్‌క్రాస్ సొసైటి, హరిజన్ పేట మిరాయి వర్తకుల సంఘం, ఫ్రయిజేటు వైర్‌మెన్స్ అసోసియేషన్ వారు దీరలు, దోవతులను ఇచ్చి సహాయం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన లయన్స్‌క్లబ్బు సమావేశానికి డాక్టరు చదలవాడ కృష్ణయ్య చౌదరి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వై. వి బి గోపాలరావు ముఖ్య అతిథి ఆర్. డి. ఓ. శ్రీ బి. నరసింహారావును పరిచయం చేశారు. శ్రీ ఎల్. ఆర్. విరల్ జండా వందన కార్యక్రమం జరిపారు.

రాష్ట్రమంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ తెనాలిలో మునిసిపల్ రిక్రియేషన్ క్లబ్‌కు శంకుస్థాపన చేశారు శాసన సభ్యురాలు శ్రీమతి డి ఇందిరను కూడా చిత్రంలో చూడవచ్చు

కోస్తాజిల్లాలలో వర్షాభావం

ఊడ్పులు వెనుకబడిపోతున్నందున రైతులలో తీవ్రమైన ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు జూన్ 28—ఈ సంవత్సరం ఇంత వరకు వర్షాలు లేకపోవడంచేత పశ్చిమ గోదావరిజిల్లాలో- ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో- దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినాయి.

వర్షాభావంచేత పంట పొలాలకే కాక, త్రాగేందుకు కూడా మంచినీరు దొరకడం లేదు.

ఇంతవరకు మెట్ట ప్రాంతాలలో చాలా చోట్ల నారుమడులు పోయలేదు. అక్కడక్కడ నారుపోసిన చోట్ల నీరులేక ఎండిపోతున్నది.

నూతులలోని నీరుకూడ ఎండిపోతున్నది.

మరి వారం రోజులోగా వర్షాలు పడకపోతే ముఖ్యంగా ఈ జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో నిరుదికంతే ఎక్కువ దుర్భిక్ష పరిస్థితులు ఈ సంవత్సరం కలుగవచ్చునని ఆందోళన చెందుతున్నారు.

జిల్లా దెల్టా ప్రాంతాలలో కూడ పరిస్థితులు ఏ మాత్రం మెరుగుగా లేవు. కొన్ని చోట్ల నారుమడులకు నీరులేక ఎండిపోతున్నాయి.

మామూలుగా ఇప్పటికి మూడు వంతుల వరకు ఊడ్పులు అయిపోవలసి వున్నప్పటికి తగినంత నీరులేక పోవడం చేత ఇంకాకొన్ని చోట్ల ఊడ్పులు మొదలుపెట్టనే లేదు.

ఈ పరిస్థితులు ఇలాగే మరి వారం పది రోజులు కొనసాగితే, పోనిన నారుమడులు ఎండిపోయి, ఆకు దొరకని పరిస్థితి ఏర్పడి ఊడ్పులు ఆలస్యమై డెల్టాలో మంచివంటలు వచ్చే అవకాశం వుండదని భావిస్తున్నారు.

ఈ విషయంలో జిల్లా అధికారులు బోర్లు తదితర నీటి సౌకర్యం కలుగచేయడంలో, తక్కావి ఋణాలను విరివిగా మంజూరు చేయడంలో ప్రత్యేక చర్య తీసికొనవలసినదిగా రైతాంగం కోరుతున్నది.

తాడేపల్లిగూడెం ప్రాంతం

తాడేపల్లిగూడెం, జూన్ 28—మృగశిర ప్రవేశించి ఎక్కంపైన అయినా ఎండ, గాల్పుల తీవ్రత తగ్గలేదు. వర్షాలు లేక చెరువులు, బావులలో నీళ్లు పడలేదు.

కాల్వకు నీరు వదిలినా గోదావరిలో కూడా నీటి మట్టం తక్కువగా వున్నందున కాల్వలలో కూడా తక్కువగా ఉన్నందున మాగాణి ప్రాంతాలకు చెందిన చాలా గ్రామాలలో వ్యవసాయం పనులకు ఆటంకం కలిగి, నార్లు ఎండిపోతున్నాయి.

కోనసీమ

అమలాపురం, జూన్ 28 — కోనసీమలోను, అమలాపురం చుట్టుప్రక్కల గ్రామాలలోను వరి నారుమళ్ళు ఎండిపోతున్నాయి. మృగశిరకార్తె వెళ్లిపోయినప్పటికి ఇంత వరకు వర్షాలుపడలేదు.

గోదావరిలో కూడ తగినంత నీరు లేనందున మైన్ కాల్వలకు, పంటకాల్వలకు కూడ నీరు అందడం లేదు. ఊడ్పులు కూడ ఇంత వరకు సాగలేదు. పంట భూములు బీటలు తీస్తున్నాయి.

వర్షాలు లేకపోవడం సరిగదా ఎండలు ఎక్కువగా ఉన్నాయి.

రైతులు చాల ఆందోళన చెందుతున్నారు.

నరసరావుపేట ప్రాంతం

నరసరావుపేట, జూన్ 28— మృగశిర కార్తె వెళ్ళి ఆరుద్ర ప్రవేశించినా ఇంత వరకు తొలకరి వర్షాలు కురవలేదు. రోహిణి కార్తెలో వర్షాలు పడితే పునాస పైరులైన జొన్న, సజ్జ, కొర్ర, దేదుశనగ విత్తేవారు.

రైతులు నిరాశచెంది ఆకాశంవంక చూస్తూ నిట్టూరుస్తున్నారు.

గత సంవత్సరం కూడా సరిగా వర్షాలు లేనందున నూతులలో నీరు ఇంకిపోయినది.

నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ పట్టణాలలోను,అనేక గ్రామాలలోను త్రాగే నీటి కొరకు ప్రజలు అవస్థపడుతున్నారు.

వినుకొండ, చిలకలూరిపేట పట్టణాలకో ప్రభుత్వం వారు టాంకర్సులో నీరు తెచ్చి నూతులు నింపుతున్నందున కొంతవరకు ప్రజల అవసరాలు తీరుతున్నాయి.

నరసరావుపేట పట్టణంలో ఎట్టి ఏర్పాట్లు చేయలేదు. పురపాలక సంఘంవారు మాత్రం కొళాయిల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. కొళాయిలు లేని పేటలలో నీటి కొరకు ప్రజల అవస్థ వర్ణనాతీతంగా వున్నది.

నాగార్జునసాగర్ కాలువంకు నీరు వదలనందున రైతాంగం నారుమళ్ళకు నీరులేక నారు పోయలేదు.

గత సంవత్సరం ఆగస్టులో నీరు వదలనందున ఆలస్యంగా నాట్లు పడినందున తెల్లకంకి వేసి పైరులు నష్టపడినవి.

నీరు పస్తే మెట్ట పైరులకు సహాయకారిగా వుండి రెండు లేక మూడు పైరులు కూడా వేసి వండించవలెననే ఆశతో అన్ని ఏర్పాట్లు చేసుకొన్న రైతులు నిరాశ చెందుతున్నారు.

నాగార్జునసాగర్ కాల్వలకు వెంటనే నీరు వదలవలెనని రైతులు కోరుతున్నారు.

పెద్దాపురం

పెద్దాపురం, జూన్ 28 — ఈ సంవత్సరం ఇంతవరకు వర్షాలు కురవకపోవడంతో పెద్దాపురం పట్టణంలోని అన్ని నూతులు ఎండిపోయి, బీటలువారి వున్నాయి.

ప్రస్తుతం భూగర్భంలో నిర్మించిన రిజర్వాయరు ద్వారా పట్టణంలో నీటి సరఫరా సరిగా జరగనందున ప్రజలు మంచి నీటికి కూడా కటకటలాడిపోతున్నారు.

దీనికి తోడు అప్పుడప్పుడు విద్యుచ్ఛక్తి ఆగిపోతుంటే, ఆ నీరు కూడా సరఫరాకాక, ప్రజలు ఇబ్బందిపడిపోతున్నారు.

మొన్న మునిసిపల్ కౌన్సిల్ వైస్-చెయిర్మన్ శ్రీ చల్లా రామారావు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిపి "ఓవర్ హెడ్ ట్యాంకి" నిర్మాణానికి కాపిటల్ గ్రాంట్ ఫండ్ నుంచి లక్ష రూపాయలను అప్పు ఇప్పించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆచంట ఫిర్కా రైతుల ఆందోళన

ఆచంట. జూన్ 28— పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం తాలూకా ఆచంట ఫిర్కా రైతు సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ వదులు సంగమేశ్వరరావు ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఎస్చిమ గోదావరి జిల్లా దెల్టాప్రాంతమైన ఆచంట ఫిర్కాలో ఇంతవరకు కాల్వలకు నీరు విడిచిపెట్టనందున నారుమళ్ళు ఎండిపోతున్నాయి. కొన్ని నారుమళ్లు చచ్చిపోయాయి. ఇంతవరకు ఇరిగేషను డిపార్టుమెంటువారు ఎట్టి చర్య తీసుకోనందుకు రైతాంగం భయాందోళన చెందుతున్నారు. ఈ విషయం గురించి ఆచంట ఫిర్కా రైతు సంఘంవారు ఎస్చిమగోదావరి జిల్లా కలెక్టరుకు, ఎగ్జిక్యుటివ్ ఇంజనీరుకు పెరి గ్రాముల ద్వారా తెలియచేశారు."

ఆచంట ఫిర్కా రైతుసంఘం సమావేశం మొన్న శ్రీ నెక్కంటి జనార్దనరావు అధ్యక్షతన జరిగినది. సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు.

నందిగామ ప్రాంతం

రాఘవాపురం, జూన్ 28— కృష్ణాజిల్లా నందిగామ ప్రాంతంలో ఇంతవరకు వర్షాలు లేనందున రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షఋతువు ప్రారంభమై 40 రోజులు అయినప్పటికి ఈ ప్రాంతంలో ఎక్కడ వర్షం లేక పునాస పైరులు, వరి విత్తనాలను వేయలేదు. ముమ్ముందు పునాస పైరులను వేస్తామనే ధైర్యాన్ని రైతులు కోల్పోతూ విచారాన్ని వ్యక్తపరుస్తున్నారు.

వెనుకబడి వున్న ఈ మెట్ట ప్రాంతంలో అక్కడక్కడ మంచినీటి ఎద్దడి, అగ్నిభయాలు ఎక్కువగా వున్నాయి.

నూజివీడు తాలూకా

రమణక్కపేట, జూన్ 28— కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా రమణక్కపేట పంచాయతీ సర్పంచ్ డాక్టరు పోగుల శంకరరావు ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఈ ప్రాంతంలో గత సంవత్సరం పూర్తిగా పంటలు పండనందున దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినాయి. ఇంతవరకు ఈ సంవత్సరం ఇక్కడ వర్షాలు పడలేదు.

"సుమారు నెల రోజుల క్రితం కురిసిన దుక్కివర్షంతో ప్రధాన పంట వేరుశనగ విత్తనాలను పదునులేకపోయినా వర్షాలు కురుస్తాయనే ఆశలో ఎక్కువమంది రైతులు వేశారు. ఇప్పటి వరకు వర్షాలు పడని కారణంగా ఒక్కవంతు విత్తనాలు మొలచి, మూడు వంతులు మొలకెత్తలేదు. కొద్ది కొద్ది జల్లులవల్ల మొలచిన పైరు బ్రతికి, ఈ ఎండల వలన అది కూడ చచ్చిపోతున్నది. మొలవని పైరు పూర్తిగా పోయినట్టే.

"చెరువులలో, బావులలో నీళ్ళులేక నాన అగచాట్లు పడుతున్నారు.

"నువ్వు, సజ్జ, సోడి, మొక్కజొన్న, ఎచ్చ పెసర, కంది మొదలయిన పైరును ఇంత వరకు వేయలేదు. పరిస్థితి బోయినే లేదు. వ్యవసాయ కూలీలు ఇక్కడ పనులు లేక పల్లపు గ్రామాలకు తరలిపోయారు. నియ్యం కిలోకు. 1—20, రు. 1—25 అమ్ముతున్నారు."

ఆకాశవాణి

ఆదివారం జూన్ 30

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6_00 వందేమాతరం, సుప్రభాతం 6_10 భక్తిరంజని, 6_40ఆంగ్లంలోవార్తలు 6_45 సూక్తిముక్తావళి, 6_50 పొలంపనులు 7_00 తెలుగులోవార్తలు, 7_15 సంగీత శిక్షణ, 7_30 అమరవాణి, 8_00 ఆంగ్లములో వార్తలు, 8_30 బొమ్మరిల్లు, మ॥ 12_30 కార్మికుల కార్యక్రమము, 1_00 రంగవల్లి, 1_30 ఆంగ్లములో వార్తలు, 1_50 తెలుగులోవార్తలు, సా॥ 3_00 నాటిక 5_55 స్థానిక ప్రకటనలు, 6_00 ఆంగ్లంలో వార్తలు, 6_05 ప్రాంతీయ వార్తలు, 6_15 కర్ణ బుర్రకథ, 6_45 వెలుగుబాట, 7_00 తెలుగులో వార్తలు, 7_15 పంటసీమలు, 7_45 సరసవినోదిని — సమస్యాపూరణం, 8_00 చిత్రతరంగిణి — సిల్మ్‌సంగీతం, 8_15 మతసామరస్యము, 9_00 ఆంగ్లములో వార్తలు, 9_15 ఢిల్లీనుంచి రిలే, 10_00 సంగీతకచేరి, 10_30 ఆంగ్లంలో వార్తలు, 10_35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (7.40 కిలోసై)

ఉ॥ 8_30 వందేమాతరం, మంగళధ్వని 6_40 ఆంగ్లంలో వార్తలు. 6_45 భక్తిరంజని, 7_00 తెలుగులో వార్తలు, 7_15 సంగీత శిక్షణ, 7_30 అమరవాణి, 7_45 స్తుతిమాల, 7_55 సూక్తిముక్తావళి, 8_00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12_30 కార్మికుల కార్యక్రమం, 1_00 రంగవల్లి, 1_30 ఆంగ్లములో వార్తలు, 1_40 చిత్రసీమ, 1_50 తెలుగులో వార్తలు, 2_00 చిత్రసీమ, 2_15 బాలవినోదం, 3_00 నాటిక, సా॥ 5_55 స్థానిక ప్రకటనలు, 6_00 ఆంగ్లంలో వార్తలు, 6_05 ప్రాంతీయ వార్తలు, 6_25 ముఖ్యప్రకటనలు, విరాట సంగీతం, 6_30 వ్యావసాయిక విషయాలు, 7_00 తెలుగులో వార్తలు, 7_15 వెలుగుబాట, 7_30 చిత్రసీమ, 7_45 ప్రసంగం, 7_55 విరాట సంగీతం, 8_15 ఈ మాసపు పాట, 8_20 నగరవాణి, 8_30 చిత్రసీమ, 9_00 ఆంగ్లంలో వార్తలు, 9_15 ఢిల్లీ నుంచి రిలే, 10_30 ఆంగ్లంలో వార్తలు, 10_40 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

హైదరాబాద్—బి

238 మీ (10_60 కిలోసై)

మ॥ 2_00 చిత్రపఠనే, 2_10 ఉర్దూలో వార్తలు, 2_20 సుగంధసంగీత్, 2_30 ఇబ్రాహీంకేలియే, 9_00 చిత్ర ఎట్ చే, 9_15 ఉర్దూలో వార్తలు, 9_30 ఉర్దూలో కార్యక్రమం, 10_00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6_00 వందేమాతరం, మంగళగానం, 6_30 నేటి కార్యక్రమ వివరణ, 6_40 ఆంగ్లంలో వార్తలు, 6_50 వాద్య సంగీతం, 7_30 చిత్రగానం, 9_15 చిత్తరంగం, 10_30 మధురగీతం, 10_55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12_00 పలోపన 12_30 సూర్యకాంతి, 1_00 వీణ, 1_30 వాద్యగోష్ఠి, 1_45 చిత్రగానం, 3_30 నాటిక 5_30 మెలోడీ, 5_45 వాద్యసంగీతం, వేణువు 6_00 విరాటసంగీతం, 6_15 కార్యక్రమ వివరణ, వాణిజ్యవార్తలు, 6_30 వాద్య సంగీతం, 6_45 చిత్రగానం, 7_30 పద్మవ సాంబదాదులకు, 8_45 రేడియో న్యూస్‌రీల్, 9_00 ఆంగ్లములో వార్తలు, 11_00 జనగణమన ప్రసార సమాప్తి.

రైలులో చోరీ నేరానికి 3 నెలలు కఠిన శిక్ష

తెనాలి, జూన్ 28— రైల్వే మొదటి తరగతి ప్రత్యేక గౌరవ మేజస్ట్రేట్ శ్రీ పి. వీరరాఘవయ్య సయీద్ ఏ. వహీద్ హుస్సేన్ అనే వ్యక్తికి 379 ఐ. పి. సి 411 సెక్షన్‌ల కింద మూడు నెలల కఠిన శిక్ష విధించారు.

ఏప్రిల్ 26 వ తేదీన ముద్దాయి హౌరా-మద్రాసు మెయిల్‌లోకి తెనాలిలో ఎక్కి లోటి ప్రయాణీకుడైన వైమానిక ఉద్యోగి శ్రీ పి. జి. నంబియార్ సూట్‌కేసును దొంగిలించి ఒంగోలులో దిగాడని, దొంగిలించిన నగలలో కొన్ని ఒంటి విసుంటాడలో అమ్మజూపగా పోలీసులు పట్టుకున్నట్టు తెలుస్తున్నది.

వెల్లమిల్లిలో అగ్నిప్రమాదం

తాడేపల్లిగూడెం, జూన్ 28 — వెల్లమిల్లిలో శని, ఆదివారం అర్ధరాత్రి 11 తాటాకు ఇళ్లుకొంతమేరయ్యం, దాన్యం పరకు రామప్రీతి అయాయి.



వానలోకూడా పొడిగా నడవండి

బాటా వాటర్‌ప్రూఫ్ బోట్లు నున్నగా నిగనిగలాడ్తూ, ముచ్చటైన స్టైల్సులో, కంటికింపైన రంగుల్లో వున్నాయి. వానలోకూడా మీ పాదాలను పొడిగా వుంచుతాయి. ఈ బోట్ల పైభాగం బాగా సాగుతుంది. త్వరగా అరిగి చిరిగే బోట్ల భారంగా చేసారు. పాదాలు తడిసి జలుబు చేయకుండా లోతట్టు ప్రత్యేక లైనింగుంది. మెత్తని గుర్తు లైనింగు కాబట్టి తొడుక్కుంటే బోట్లు ఎంతో సదుపాయంగా వుంటాయి. ప్రత్యేక క్రెడిట్‌లన్న భారమైన సోలు, హీలు గమక నడుస్తుంటే బాగా పట్టు దొరుకుతుంది. జారదు. వాన, బురద లేక మురికి నీటిని లెక్కచేయవు. గుర్తతో తుడిచేస్తే మీ బోట్లు మామూలుగా శుభ్రంగా వుంటాయి. చిటికెలో బాగా వాటర్‌ప్రూఫ్ బోట్లను క్రొత్తవాటిలా చేసుకోవచ్చును.



పెరవలి పంచాయతీ సమితిలోని తేతలిలో కుట్టుపని శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవంలో తీసిన చిత్రం ఎడమనుంచి: సమితి అధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు, గ్రామ సర్పంచ్ శ్రీ బి. సూర్యనారాయణరాజు, పొదలాడ సర్పంచ్ శ్రీమతి మాడభూషి జయలక్ష్మి

కొల్హాపూర్ ప్యాసింజరు రైలు ప్రమాదం

గాయపడిన శ్రీమతి మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28— దక్షిణ మధ్య రైల్వేలో హుబ్బనగారె రైల్వే స్టేషన్ వద్ద మొన్న రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో గాయాలకు గురైన శ్రీమతి అనసూయా జాదవ్ నిన్న ఉదయం కొల్హాపూర్ ఆస్పత్రిలో మృతి చెందినట్టు ఇక్కడ కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

స్టేషనులోవున్న గుర్సు రైలును సాంగ్లి-కొల్హాపూర్ ప్యాసింజరు రైలు గ్రుద్దుకోవడంతో ఆ ప్రమాదం జరిగిన విషయం పాఠకులకు విదితమే.

ఆ ప్రమాదంలో నలుగురు ఫైర్‌మన్ లతోసహా మొత్తం ముప్పైమంది గాయపడ్డారు, మరి ముగ్గురి పరిస్థితి ప్రమాదంగా వున్నట్టు చెప్పబడుతున్నది.

హైద్రాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్

1966-67 లో రు. 10,93,914 లాభం

హైదరాబాద్, జూన్ 28— 1966-67వ సంవత్సరంలో హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ సంస్థ 10 లక్షల 93 వేల 914 రూపాయల లాభాన్ని పొందినట్టు ఆ సంస్థ 25 వ వార్షిక నివేదికవల్ల తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి ఆ నివేదిక ప్రతులను శాసనసభలో సమర్పించారు.

మౌలాలీ ఫ్యాక్టరీలో కార్మికులు సమ్మె జరపకపోయినట్టయితే లాభం ఇంకా ఎక్కువే వుండేదని ఆయన అన్నారు.

"మంత్రుల మొండి వైఖరి"

రాష్ట్ర శాసనసభలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28— "శ్రీలు, పిల్లలు, రాజులు-ఈ ముగురు మొండివాళ్లు!" అన్న నానుడి నిన్న రాష్ట్ర శాసనసభలో ఒకరు ప్రస్తావించారు.

రిపబ్లికన్ పార్టీకి చెందిన శ్రీమతి జె. ఈశ్వరీబాయి ఈ నానుడిని చెప్పి, ఒక సవరణను అంగీకరించకుండా మంత్రులు చూపుతున్న పట్టుదలకు తన ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) మద్యనిషేధ (సవరణ) బిల్లు - 1967 కు ఆంధ్ర ప్రాంతంలో గీత కార్మికుల సహకార సంఘాలకు చెట్లు గీసుకొనే హక్కు ఇవ్వాలనేది ఆ సవరణ ఉద్దేశం.

పైన చెప్పిన మూడు తరగతులలో దేనిలోకి మంత్రులు రానందున మంత్రి మొండి వైఖరి ఏ తరగతి కిందుకు వస్తుందో తెలియడం లేదని ఆమె అన్నారు.

శ్రీ కె. గోపాలరావు

ఆంధ్ర బ్యాంకి చెయిర్మన్‌గా ప్రమాణ స్వీకారం

విజయవాడ, జూన్ 28— ఆంధ్ర బ్యాంకి లిమిటెడ్ కొత్త చెయిర్మన్‌గా శ్రీ కె. గోపాలరావు నిన్న ప్రమాణ స్వీకారం చేశారు.

మొన్న బందరులో జరిగిన బ్యాంకి సర్వసభ్య సమావేశంలో శ్రీ గోపాలరావును ఆంధ్ర బ్యాంకి చెయిర్మన్‌గా, ప్రధాన నిర్వాహకులుగా నియామకాన్ని ఆమోదించారు.

శ్రీ గోపాలరావుకు పారిశ్రామిక, వ్యావసాయిక, ఆర్థిక విషయాలలో విస్తృత పరిజ్ఞానం వున్నది. దక్షిణ భారతంతో సన్నిహిత సంబంధం వున్నది.

బ్యాంకింగ్‌లో ఈయనకు సుమారు నాలుగు దశాబ్దాల అనుభవం వున్నది. ఇండియన్ బ్యాంకిలో 13 సంవత్సరాలపాటు ముఖ్యమయిన బాధ్యతలను నిర్వహించారు.

ఈయన సేవలు ముఖ్యంగా గత 26 సంవత్సరాలుగా బరోడా బ్యాంకికి లభించాయి. బరోడా బ్యాంకి ముఖ్య నిర్వాహకులలో ఈయన ఒకరు.

శ్రీ గోపాలరావుకు చిన్న వ్యాపారులు, పరిశ్రమదారులపట్ల సానుభూతి అధికం.

"బ్యాంకి ఆఫ్ బరోడా వీక్లీ రివ్యూ"కు సంపాదకులుగా కూడా ఆయన వ్యవహరించారు.

క్రీడాభిరామం

ఎసెక్స్‌పై ఆస్ట్రేలియన్ల ఘనవిజయం

కౌపర్ బౌలింగ్ ప్రతిభ

హోవ్ ఎండ్ (ఇంగ్లాండ్), జూన్ 28— 27 సంవత్సరాల వయస్సుగల అలన్ కౌపర్ బౌలర్ బాట్‌కౌపర్ 42 పరుగులకు ఏడు వికెట్లు పడగొట్టి, ఇంకా ఒకరోజు గడువు వుండగానే ఆస్ట్రేలియా జట్టు ఇన్నింగ్స్, 58 పరుగులతో గెలుపొందడంలో తోడ్పడడమే గాక, ఉత్తమమైన బౌలర్‌గా ప్రశంసలందుకున్నాడు.

ఒక ఇన్నింగ్స్‌లో ఇంతవరకూ అయిదు వికెట్లకు మించి తీసుకొనని కౌపర్ ఎసెక్స్ జట్టును నిర్వీర్యులను చేయగలిగాడు.

మొదటి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు వెనుకబడివున్న ఎసెక్స్ రెండవ ఇన్నింగ్స్‌లో పుంజుకోగలమనే ఆశతో నిబ్బరంగా బ్యాట్ చేసినప్పటికి 65 నిమిషాలలో 56 పరుగులు సాధించిన మొదటివికెట్టు జంట వీలిపోవడంతో మరి 90 నిమిషాలలోనే మొత్తం వికెట్లు చిత్తుగా పడిపోవడం జరిగింది.

ఒక దశలో మూడు వికెట్లకు 104 పరుగులు సాధించిన ఇంగ్లండ్ 110 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది.

కౌపర్ 13 రెండవరీలలో ఆరు పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. కొందరు బ్యాట్స్‌మెన్ నిర్దిష్టలక్ష్యం లేని బ్యాటింగ్‌తో కౌపర్ ప్రతిభను ఇనుమడింపజేశారు.

ఇదే ఆటస్థలంలో 1964 లో సింప్సన్ జట్టును ఓడించిన ఎసెక్స్‌పై ఆస్ట్రేలియన్లు ప్రతీకారం తీర్చుకొన్నారు.

ఈ పోటీలో చెప్పుకోదగ్గ మరొకవిశేషం లారీ సెంచరీచేయడం. ఈ పర్యటనలో ఇది ఆయన మొదటి సెంచరీ.

వింబుల్డన్ టెన్నిస్‌లో సంటానా గెలుపు

వింబుల్డన్, జూన్ 28— వింబుల్డన్ ఓపెన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పురుషుల సింగిల్స్ రెండవ రౌండ్ పోటీలో మాన్యుల్ సంటానా (స్పెయిన్) 5—7, 10—8, 6—0, 6—4 తేడాతో గ్రాహం స్టీల్ వెల్ (బ్రిటన్) ను ఓడించారు.

పంచో గొంజేల్స్ (అమెరికా), రాబర్ట్ మాఫుడ్ (దక్షిణాఫ్రికా)ను, టోనీరాచే (ఆస్ట్రేలియా), జిమ్ అస్పోర్న్ (అమెరికా)ను కూడా ఓడించారు.

ఆహార ధాన్యాల దొంగ రవాణాదారుల అరెస్టు

కళ్యాణదుర్గంలో

హైదరాబాద్, జూన్ 28— అయిదు వేల రూపాయలు విలువ గల ఆహార ధాన్యాలను మైసూరు రాష్ట్ర సరిహద్దులోగల అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం గ్రామం నుంచి దొంగతనంగా రవాణా చేయడానికి ప్రయత్నం చేశారన్న ఆరోపణపై పది మందిని అరెస్టు చేసినట్టు ఇక్కడకు ఆలస్యంగా అందిన పోలీసు వార్తల వల్ల తెలుస్తున్నది.

చెల్లికర చెక్‌పోస్టు నుంచి కాక ఎవరికీ తెలియని దొంగ దోవలకుండా లారీ మైసూర్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నపుడు ప్రత్యేక రహస్య సమాచార విభాగం వారు లారీని పట్టివేశారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ

1966-67 లో నష్టం 50 లక్షల 90 వేలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28 — నిజాం షుగర్ ఫ్యాక్టరీ చిక్కులను దాటి ఇప్పుడు అభివృద్ధి దశలో వుంది.

ఈ విషయాన్ని 30 వ తేదీ సెప్టెంబర్ 1967 నాటికి వున్న అకౌంట్ల స్టేట్‌మెంట్, వదమూడవ వార్షిక నివేదికలో అవిధంగా ఉటంకించబడింది. ఈ నివేదిక ప్రతులు శాసనసభలో సమర్పితమైనాయి.

ఫ్యాక్టరీ యంత్రాంగంలో అనుగుదులు తగుగుదలలు, ఉద్యోగుల ప్రావిడెంట్‌ఫండ్ బోనస్‌లక్రిందమొత్తం 2 లక్షల 10 వేల 540 రూపాయలు చెల్లింపుగా 50 లక్షల 90 వేల 527 నష్టం తేలింది. తదుపరి సంవత్సరానికి 43 లక్షల 88 వేల 721 రూపాయల నష్టాన్ని మరలించడం జరిగింది.

ఆ నివేదికలో ఇలా వున్నది:

"వందదార పరిశ్రమలో ఊహించని సంక్షోభం ఏర్పడిన కారణంచేత ఈ సమీక్ష సంవత్సరం చాలా గడ్డుగా గడచింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ వంటి భారీ కర్మాగారాలలో అధికోత్పత్తులకు అవకాశం వున్నప్పే ఉత్పత్తులు పడిపోయినప్పుడు నష్టాలు కూడా అలాగే వుంటాయి. ఈ సంవత్సరం మొదటనే ఒక కోటి రూపాయలు నష్టం రావచ్చునని ఊహించబడింది. ఇంతటి భయంకరమైన నష్టం కంపెనీకి వాటిల్లనుండగా నష్టాలను ఎంత వీలైతే అంత తగ్గించడానికిగాను కొన్ని సాహస పూరితమైన చర్యలు తీసుకోవలసి వచ్చింది.

వాలంటరి రిటైర్‌మెంటు పథకం అమలు చేయబడింది. అధికంగావున్న కూలి—నాలిని ఇటు కర్మాగారంలోను అటు క్షేత్రాలలోను తగ్గించడం మూలంగా 22 లక్షల వరకు నష్టం తగ్గింది.

వివిధాలైన వ్యయకర్తన విధానాలను అమలుపరచి ఉత్పత్తి స్థాయిని పెంచడానికి అనేక పద్ధతులను నష్టాన్ని తగ్గించడానికి అమలు పరచడం జరిగింది. అంతేకాకుండా లభ్యమైన వనరులను మితంగా వాడుకోవడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందువలన రాబడులు పెరిగాయి. మొత్తంమీద ఇందువలన 26 లక్షల వరకు నష్టం రాకుండా చేయడం జరిగింది. ఇలా మొత్తంమీద 48 లక్షల మేరకు నష్టం తగ్గింపు సాధించగా యాజమాన్యం చేసిన అపరళ కృషి, కనబరచిన శ్రద్ధవలన 50 లక్షల 90 వేల వరకు నష్టం మిగిలింది.

పంచాయతీలలో పనిచేస్తున్న దాదాపు నాలుగు వందల మంది ఉద్యోగులు 26 వ తేదీన సెక్రటేరియట్ ఎదుట ముందు ఒక రోజు నిరాహారదీక్ష జరిపినట్టు త్రివేణి వార్త.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 28—

వెండి 1 కిలోగ్రాము	500.00
10 గ్రాములు	5.05

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుర్లు	49.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుర్లు	102.00
నెంబర్లు	115.00

అపరాలు

కందులు	86.00
మినుములు	104.00
పెసలు	95.00
శనగలు	83.00
వేరుశనగ నూనె	230.90
మినపప్పు	150.00 160.00
పెసరపప్పు	145.00 150.00
శనగపప్పు	95.00 96.00
సిరిశనగ పప్పు	155.00 156.00
ధనియాలు	96.00 115.00
ఇలాతికాయ	96.00 98.00
మంచినూనె కె 10 జి. లకు	—
పచ్చ జొన్నలు	65.00 68.00
కందులు	80.00 100.00
ఎర్ర కందులు	70 00 80.00
పెసలు	100.00 110.00
మినుములు	100.0 114.00
శనగలు	80.00 81.00
సజ్జలు	— —
ఉలవలు	58.00 60.00
బెల్లం	145.00 180.00
తైదులు	64.00 66.00
మిరపకాయలు	145.00 180.00
చింతపండు	110.00 160.00
వుల్లిగడ్డలు	26.00 31.00

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, జూన్ 28—

వేరుశనగ పిండి	34.00
వేరుశనగ నూనె	215.00
వేరుశనగపప్పు	89.00
ఆముదపు నూనె	225.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జూన్ 28—

శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. పోస్ట్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	77.00 85.00
చప్తి జొన్నలు	59.00 60.00
గోధుమలు	110.00 118.00
మక్క గోధుమలు	— —
కుసుమలు	68.00 69.00
నువ్వులు	155.00 185.00
ఇలాతిపలుకులు చిన్నవి	— —
ఇలాతిపలుకులు పెద్దవి	136.00 137.00
మొక్క జొన్నలు	63.00 64.00
పసుపు	280.00 288.00
ఆముదాలు	92.00 94.00
ప్రత్తి గింజలు	53.00 54.00
పెద్ద కందిపప్పు	130.00 140.00
చిన్న కందిపప్పు	110.00 125.00

గోపవరపుగూడెం సంఘటన

అసెంబ్లీలో శ్రీ వి. బి. రాజు వివరణ

హైదరాబాద్, జూన్ 28— గన్నవరం సమీపాన గోపవరపుగూడెంలో మే పదవ తేదీన పెండ్లి పందిరకు నిప్పు అంటుకున్న సంఘటనపై కాంగ్రెస్ సభ్యులు శ్రీ మూలె వెంకట నారాయణ ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి రాష్ట్ర రెవిన్యూమంత్రి సమాధాన మిస్తూ, ఆ సంఘటనలో అక్కడి కర్షకులే 49 మంది దగ్ధమైపోయారని తెలియజేశారు.

సహాయ కార్యక్రమాలకు గాను ప్రభుత్వం 31 వేల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు.

ముఖ్యమంత్రి ఆ గ్రామాన్ని సందర్శించారని, గ్రామానికి ఎలెక్ట్రిసిటీ సౌకర్యం వెంటనే కలుగచేయ వలసినదిగా ఆర్డరు జారీ చేశారని మంత్రితెలియచేశారు.

తొలుత శ్రీ మూలె వెంకటనారాయణ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సంపన్న కుటుంబాలే ఆ మిర్చిబస్తాలు లోనైనట్టు పత్రికల రిపోర్టులవల్ల వ్యాప్తమైనదని అన్నారు.

కాని తాము అగ్రహారం సందర్శించామని పేద కుటుంబాలుకూడా ఆ దుర్ఘటనకు లోనయ్యాయని అయనవెల్లడించారు.





Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao,